వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 23, జూన్ 2024 16 పేజీలు



# తొలకరి చినుకు...ఆరుద్ర పురుగు



8లో

పరకాల-ప్రభాతవార్త:

ఆరుద్ర కార్తె పేరు వినగానే మొదట గుర్తుకు వచ్చేది ఆరుద్ర పురుగులు,వాతావరణం చల్లబడి తొలకరి జల్లులు కురువగా నేలపై ఇవి ఎర్రగా బొట్లుగా మెరుస్తూ కనిపిస్తాయి.పరకాల ప్రాంతంలో శుక్రవారం రాత్రి ఓ మోస్తారు వర్షం కురిసింది.వర్షాలు కురుస్తుండడంతో ఈ మృగశిర కార్తెలో ఆరుద్ర పురుగులు నేలపై తిరుగుతూ సందడి చేస్తుంటాయి. రైతులకు ఆనందం కలిగిస్తుంటాయి. అన్నదాతలకు మేలు చేసు ఈ పర్యావరణ నేస్తాలు,ఇప్పటి తరానికి ఇవేవో తెలియదు కానీ పల్లెటూర్లో ఉండే పెద్దవారికి 30 ఏళ్ల పైబడిన వారందరికీ పురుగులు ఏంటో సమాచారం తెలుసు ఇవి రైతులు దుక్కుదున్నా పొల్లాల్లో సందడి చేస్తాయి. వీటిని రైతులు చంపడు



16 పేజీలో

# పాలనను పరుగులు పెట్టించాలి

- విధులకు వన్నె తెచ్చేలా మెలగాలి
- గంజాయిపై ఉక్కుపాదం మోపాలి
- వర్షాకాలంలో అన్నిశాఖలు అప్రమత్తంగా ఉండాలి
- ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దే బాధ్యత ఉద్యోగులదే
- శాఖల పనితీరుపై పక్షం రోజులకో రివ్యూ
- ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది
- సమీక్షా సమావేశంలో అధికారులకు మంత్రి సీతక్క దిశా నిర్దేశం
- మంత్రికి ఘనస్వాగతం పలికిన కలెక్టర్, ప్రజాప్రతినిధులు

మహబూబాబాద్, ప్రభాతవార్త

మహబూబాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క మహబూబాబాద్ జిల్లా అభివృద్ధిపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ ఆవరణలో సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో మాట్లాడి ధరఖాస్తులను స్వీకరించారు. కలెక్టరేట్‌లో మంత్రికి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ , ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యేలు డాక్టర్ మురళీనాయక్, కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులు ఘన స్వాగతం పలికారు. పంచాయతీరాజ్, విద్యా, వైద్యం, వ్యవసాయం, సాగునీరు, రెవెన్యూ, సంక్షేమ శాఖలతో పాటు మొత్తం 14శాఖల పనితీరును సమీక్షించిన మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసినందున పాలనను పరుగులు పెట్టించాలని సూచించారు. రాజకీయ పరమైన కారణాలతో ఈ దఫా మూడు నెలల పాటు చాలా సమస్యలు పెండింగ్‌లో ఉండిపోయాయని గుర్తుచేశారు. ప్రభుత్వం అధికారులు పరుగులు పెట్టి పనిచేస్తే తప్పా సమస్యలు పరిష్కారం కావన్నారు. అధికారులంతా మొదట పెండింగ్ సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రణాళిక బద్ధంగా పనులు

# ప్రజాపాలన ధరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం



16 పేజీలో

## కంప్యూటర్ ఆపరేటర్ల పనితీరుపై ఆగ్రహం

నర్సింహులపేట, ప్రభాతవార్త

కాంగ్రేస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజల సంక్షేమం కోసం ఎన్నికల మెనిపెస్టోలో 6గ్యారెంటీ పథకాలు ప్రవేశపెట్టడంతో పథకాలకు ఆకర్షితులైన ప్రజలు రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీని ఆదరించి గెలిపించుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రిగా బాద్యతలు చేపట్టిన సిఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చెందుగాను,ప్రజలకు ఉన్న అవ సరాలు, వారికి ఏసంక్షేమాలు వస్తున్నాయి...ఇంకా కావల్సి న సంక్షేమాలేమిటీ వాటిని తెలుసుకుని అమలు పర్చేందుకు చేపట్టిన కార్యక్రమమే ప్రజాపాలన, ఈ ప్రజాపాలన కార్యక్రమం ద్వార ప్రజలను నుండి స్వీకరించిన వినతిపత్రాలను కంప్యుటర్లలో డాటా నమోదు చేశారు కంప్యుటర్ ఆఫరేటర్లు. డాటాను ఎంటర్ చేయడానికి మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రేత్యక కౌంటర్లు ఏర్పాటు చేశారు. కానీ కంప్యుటర్ అపరేటర్ల నిర్లక్ష్యంతో ప్రజలు అందచేసిన డాటాను సంక్రమంగా నమోదు చేయకపోవడంతో వారు అర్హులైనప్పటికి సంక్షేమాలు ఉచిత విద్యుత్ 200 యూనిట్లు, రూ. 5వందలకే గ్యాస్ వంటివి రాకపోవడంతో తాము అర్హులమైనప్పటికి ఎందుకు రాలేదో తెలుసుకొవడానికి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లకు పోయి ప్రజలు మాకు అపథకాలు రాకపోవడానికి

# గ్రామాలలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టాలి



2 పేజీలో

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, ప్రభాతవార్త :

గ్రామాలలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టాలని, సమస్యలపై నివేదికలు తయారు చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో నుండి జిల్లా

# అధికారుల ఇష్టారాజ్యం



- సమయపాలన పాటించని సిబ్బంది
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

8 లో..

పరకాల-ప్రభాతవార్త

ప్రజలకు క్షేత్రస్థాయిలో సేవలందించడంలో విఫలం,తీవ్రస్థాయిలో ఆరోపణల నేపథ్యంలో విఆర్ఓ వ్యవస్థనే ఎత్తివేసినా రెవెన్యూ శాఖ మారడం లేదు.ధృవీకరణ పత్రాలు కావాలన్నా,ధరణి రిజిస్ట్రేషన్‌లు కావాలన్నా,పట్టాపాస్ పుస్తకాలు కావాలన్నా,పహాణి కాలంలో పేర్లు ఎక్కాలన్నా రెవెన్యూ అధికారుల అశీస్సులు ఉంటే తప్ప మండల కార్యాలయాల్లో పని జరగడం లేదు.దీనికి ఉదాహరణగా రెవెన్యూ అధికారుల తీరును చెప్పవచ్చు.నిర్ణీత సమయ పాలన పాటించకుండా రైతులు ధృవీకరణ పత్రాల కోసం వస్తున్న సామాన్యులకు చుక్కలు చూపుతున్నట్లు సర్వత్రా ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.ఉదయం 11 గంటలు దాటినా అధికారులు ఎవరూ తమ సీట్లో ఆశీనులు కాలేదు.మండల అధికారుల తీరుపై దృష్టి కేంద్రికరించి సేవలందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై కోరఠా ఝులిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.తహసీల్థార్ కార్యాలయంలో ఉదయం

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు

*ఐనవోలు,జూన్22,ప్రభాతవార్త*

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని ఐనవోలు ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు అన్నారు.ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు ఒకే దఫాలో రూ.2లక్షల రుణమాఫీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ మార్నేని మధుమతి హాజరై సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్బంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలోని చిన్న సన్నకారు రైతులందరికీ రుణమాఫీ ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. రుణ మాఫీ చేసినందుకుగాను సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి వర్గానికి రైతుల పక్షానకృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొలేపల్లి బుచ్చిరెడ్డి,జెట్టబోయిన రాజు, కక్కిరాలపల్లి ఆలయ చైర్మన్ పబ్బతి సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ బొల్లెపెల్లి మధుగౌడ్,మాజీ ఆలయ చైర్మన్ మునిగాల సమ్మయ్య,మండల నాయకులు కొత్తూరి సునీల్,బుర్ర రాజశేఖర్‌గౌడ్,గడ్డం శ్రీనివాస్,అనుముల రవీందర్,బొల్లెపెల్లి సంపత్,గ్రామ పార్టీ అధ్యక్షుడు బరిగెల భాస్కర్,మాజీ సర్పంచ్‌లు కత్తి దేవేందర్‌గౌడ్,బోయినపల్లి శ్రీనివాస్‌రావు,కంజర్ల రమేష్,బరిగెల ఆరోగ్యం, మాజీ ఉపసర్పంచ్ అడ్డగుడి సతీష్,చింత అశోక్,మోలుగూరి మహేందర్, రమేష్,పైండ్ల సంపత్,బరిగెల ఆనందం, రాజయ్య, అబ్బాస్‌అలీ, రఘు, గూబ అరుణ్,తాటికాయల ప్రశాంత్,పల్లపు రాజు, నాతి మహేందర్, యాదగిరి, వెంకన్న, లింగారెడ్డి,అబ్బాస్,బాబు కార్యకర్తలుపాల్గొన్నారు.



# గ్రామాలలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టాలి

### మొదటి పేజి తరువాయి

జిల్లా అధికారులతో గూగుల్ మీట్ (వీడియో కాన్ఫరెన్స్) నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 9 మండలాల్లోని ప్రతి గ్రామపంచాయతీ లో నెలకొన్న సమస్యలపై వనరులపై జీవన ఉపాధి పై నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మండల స్పెషల్ ఆఫీసర్‌లు, మండల స్తాయి, గ్రామ స్థాయి అన్ని శాఖల అధికారులతో ప్రత్యక్ష సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఈ సమావేశాల ద్వారా స్థానిక గ్రామాలలో ఉన్న ప్రధాన సమస్యలు, గ్రామీణ ప్రాంత వనరులు, వారి జీవన ఉపాధి, గ్రామస్థుల ప్రధాన అవసరాలు, విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, స్కిల్ డెవలప్‌మెంట్, వ్యవసాయం, హార్టి కల్చర్, పశుపోషన్, మత్స్య సంపద వంటి అన్ని రంగాల వివరాలు నివేదికలో పొందు పరిచి తమకు సమర్పించాలని సూచించారు. అధికారులు సమర్పించిన నివేదికలను డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని అవసరమైన సమయంలో ఉన్నత అధికారులు, ప్రముఖ స్వచ్ఛంద సంస్థలు, సిఎస్ఆర్ ఫండ్ వంటి అవసరాలలో పిపిటి ద్వారా ములుగు జిల్లాలోని గ్రామాల వారి పరిస్థితితులను సులభంగా వారికి అర్థమయ్యే రీతిలో వివరించి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామాలలోని ప్రజలకు సులువైన పద్ధతిలో జిల్లా యంత్రాంగం ఏ విధంగా మెరుగైన సేవలు అందించే అవ కాశం ఉంటుంది. స్థానిక యు వతకు ఎలాంటి నైపుణ్యాలు నేర్పించాల్సి ఉంటుందని, మహి ళలకు ఎలాంటి కుటీర పరిశ్రమలు నెలకొల్పాల్సి ఉంటుందని అనే తదితర అంశాలు ఈ నివేదిక ద్వారా తెలుసుకునే అవశ్యకత ఉంటుందని తెలిపారు. ఈ గూగుల్ మీట్ లో అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జీ, పి. శ్రీజ, డిఆర్‌డిఓ శ్రీనివాస్ కుమార్, డిఎంఅండ్‌హెచ్ఓ డా. అప్పయ్య, డిడబ్ల్యుఓ స్వర్ణలత లెనినా, డీఈఓ జి.పాణిని, డిసిఓ సర్దార్ సింగ్, మత్స్య శాఖ అధికారి శ్రీపతి, డిఏఓ విజయ చంద్ర, ఎస్సీ కార్పోరేషన్ ఈడి తుల రవి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు



# రామప్ప దేవాలయాన్ని అభివృద్ధి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

*ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :*

ప్రపంచ వారసత్వ సంపద రామప్ప దేవాలయంను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. జిల్లా కలెక్టర్ చాంబర్‌లో శనివారం పురావస్తు శాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వ హించారు. సమావేశంలో రామప్ప దేవాలయం ప్రసాద్ స్కీం లో భాగంగా జరుగు తున్నా అభివృద్ధి పనుల వివరాల గురించి పురావస్తు శాఖ అధి కారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రసాద్ స్కీంలో భాగంగా 10 ఎకరాల స్థలం విస్తీర్ణంలో 61.99 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం జరుగుతున్నా ఇంటర్ప్రిటేషన్ సెంటర్ పనులను వేగవంతంగా చేయాలని ఆదేశించారు. రామప్పకు వచ్చే పర్యాటకులు స్టాల్స్, ఫుడ్ కోర్ట్, పార్క్, ఆడిటోరియం, టాయిలెట్స్, బ్యాటరీ వెహికిల్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన అనంతరం యునెస్కో నియమ నిబంధనల ప్రకారం రామప్ప దేవాలయం పరిసరాలలో ఉన్న శివాలయం, గొల్లగుడి దేవాలయాలు, రామప్ప దేవాలయం ప్రాంగణంలో ఉండాలని వాటికి సంబంధించిన స్థల సర్వేలు నిర్వహించాలని పురావస్తు శాఖ అధికారులు కలెక్టర్‌ను కోరారు. శివాలయం, గొల్లగుడి పరిసర ప్రాంతాలను త్వరలోనే కలెక్టర్ పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర పురావస్తు శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ రోహిణి పాండే, అంబేద్కర్, జిల్లా పురావస్తు శాఖ అధికారి ఎం. మల్లేశ్, పురావస్తు సర్వేయర్ ప్రశాంత్, ఏఈ విజయ్, క్షేత్ర ఫౌండేషన్ సూర్యనారాయణ మూర్తి, కలెక్టరేట్ పూపరిండెంట్ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోస్

### ఫోర్త్ క్లాస్ ఫోరం జిల్లా కమిటీ సభ్యులు

### పాలన పరంగా శక్తివంచన లేకుండా పనిచేస్తాం

### టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు

### ఫోర్త్ క్లాస్ ఫోరం జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్

*ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కలెక్టర్‌గా ఇటీవల విధుల్లో చేరిన దివాకర టిఎస్‌ను టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, టీఎన్జీవోస్ కార్యదర్శి మేడి చైతన్య ఆధ్వర్యంలో ఫోర్త్ క్లాస్ ఫోరం అధ్యక్షులు గుగులోతు రమేష్‌తో పాటు కమిటీ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఉద్యోగులం శక్తి శంచన లేకుండా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ములుగు జిల్లా నూతన జిల్లాగా ఏర్పడిన నాటి నుండి జిల్లా అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగులుగా జిల్లా అధికారులు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ అహర్నిశలు పాటుపడుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోర్త్ క్లాస్ ఫోరం అధ్యక్షులు గుగులోతు రమేష్, కార్యదర్శి రాజేశ్వర్ రావు, కోశాధికారి రాజేందర్, వైస్ ప్రసిడెంట్స్ ఐలమ్మ, ఆగయ్య, మరియు కార్యవర్గ సభ్యులు రమాదేవి, సాజీద్, యశ్వంత్, నారాయణ, పోషాలు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి ఇన్‌స్పెక్టర్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైన వరంగల్ విద్యార్థి

*హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:*



జాతీయస్థాయి ఇన్స్పైర్ మనాక్ 2023–24 ఎగ్జిబిషన్‌కి వరంగల్ జిల్లా నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి బట్టు నిఖిల్ వర్మ ఎంపికయ్యాడు. ఈనెల 14, 15వ తేదీలలో వర్చువల్ పద్ధతిలో నిర్వహించబడిన రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ పోటీలలో జిల్లాస్థాయిలో ఎంపికైన 259 మంది విద్యార్థుల ఎగ్జిబిట్స్ ప్రదర్శించబడినాయి. ఇందులో 26 ప్రదర్శనలను తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయిలో పాల్గొనడానికి ఎంపిక చేశారు. ఇందులో నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న నిఖిల్ ర్మ రూపొందించిన వాటర్ క్లీనర్ బోట్ ఎగ్జిబిట్ ఎంపికైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి ఎంపికైన ఏకైక ఇన్స్పైర్ ప్రాజెక్ట్ నిఖిల్ వర్మదే కావడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వాసంతి, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, నెక్కొండ పాఠశాల విద్యార్థి నిఖిల్, గైడ్ టీచర్ విశ్వప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. నిఖిల్ వర్మకు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారు జూలై మాసంలో కార్యశాల నిర్వహించి తన యొక్క ప్రాజెక్టును మరింత అభివృద్ధి చెందించడానికి కావల్సిన మేధోసాయం అందించబోతున్నారు. ఆ తదుపరి న్యూ ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి ఇన్స్పైర్ పోటీలలో నిఖిల్ పాల్గొంటారని డిఈఓ, డిఎస్ఓలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

# వినియోగదాలకు చేరువలో నాగార్జున డెయిరీ మిల్క్ పార్లర్లు

### జంగేడులో మిల్క్ పార్లర్‌ను ప్రారంబించిన డెయిరీ ఎండీ పి.ప్రభాకర్‌రావు

*భూపాలపల్లి,రూరల్,ప్రభాతవార్త:*



నాగార్జున డెయిరీ మిల్క్ ప్రొడక్ట్స్ వినియోగదారులకు చేరువలో ఉండేందుకు మండల కేంద్రాల్లో ,పట్టణాలలో మిల్క్ పార్లర్లలను ప్రారంబిస్తూ డెయిరీ ఉత్పత్తులను విస్తృతపరుస్తున్నట్టు డెయిరీ ఎండీ పుల్లూరి ప్రభాకర్ రావు తెలిపారు.భూపాలపల్లి జంగేడులో మిల్క్ పార్లర్‌ను ఎండీ ప్రభాకర్ రావు, డెయిరీ సీఈఓ క్రిష్ణప్రసాద్,మేనేజర్ శివకుమార్‌లు మార్కెటింగ్ టీంతో కలిసి ప్రారంబించారు.ఈ సందర్బంగా ఎండి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ రైతుల ద్వారా నేరుగాసేకరించిన పాలను శుద్ది చేసి అను భవజ్ఞులు గల సిబ్బందితో పాల ఉత్పత్తులను తయారుచేయడం జరుగు తుంద న్నారు. సామాన్య వినియోగదారులకు సైతం అందుబాటు ధరలను పాల ఉత్పత్తులను అందిస్తున్నట్టు తెలిపారు.నాణ్యతలో రాజీ పడకుండా గత 18 సంవత్సరాలుగా ప్రజల మన్ననలను పొందుతున్న డెయిరీ నాగార్జున డెయిరీ అని కొనియాడారు.పాల ఉత్పత్తులను మార్కెట్ చేస్తూ పార్లర్లను విస్తృతపరుస్తున్న మార్కెంటింగ్ టీంను ఈ సందర్బంగా ఆయన అభి నందించారు. నూతన పార్లర్ నిర్వహకులు మనోహర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఏఎస్ఎమ్‌లు వెంకటేష్, విజయ్,జి విజయ్ ఎజెంట్లు అశోక్,నరసింహ,మల్లికారున,రవిపాల్గొన్నారు.

# ఆకట్టుకున్న పసుపుపచ్చ కప్పలు



గూడూరు, జూన్ 22, ప్రభాతవార్త

నీటి మడుగుల్లో అరుదైన పసుపు రంగు కప్పలు ప్రత్యక్షమవడంతో పలువురు వాటిని ఆసక్తిగా చూస్తున్నారు. సాధారణంగా మనం ప్రతి నిత్యం నలుపు రంగులో ఉండే కప్పలను చూస్తుంటాము. వర్షాలు కురిసే సమయంలో వాటి సంఖ్య మరింత ఎక్కువగా గమనిస్తుంటాం. నీళ్లల్లో నుండి అవి చేసే నాదాలు చెవులకు చిల్లులు పడే విధంగా ఉండడం గమనిస్తాం. ఇదంతా ఒకటైతే అవే నీటి మడుగుల్లో పసుపురంగు కప్పలు ప్రత్యక్షమవడంతో స్థానికులు ఆసక్తిగా తిలకించిన దృశ్యం శనివారం ఉదయం గూడూరులో కనిపించింది. ఎప్పుడు కూడా ఈ రంగులో కనిపించని కప్పలను ఇప్పుడు చూసిన పలువురు వాటి ప్రత్యేకత గురించి చర్చించుకోవడం వినిపించింది. ఈ పసుపురంగు కప్పలు సాధారణంగా వర్షాకాలం సీజన్‌లో నీటి మడుగుల్లో కనిపిస్తాయి. అరుదుగా కనిపించే పసుపురంగు కప్పల గురించి వాటిని చూసిన వారు ప్రత్యేకంగా చెప్పుకోవడం సహజమే అయినా నిజానికి అవి కూడాసాధారణ కప్పలేనన్న మాట ఉంది. వర్షాలు కురిసిన సమయంలో లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉన్నచోట ఈ పసుపు పచ్చ రంగులోని కప్పలు ప్రత్యక్షమవుతుంటాయి. వీటిని బుల్ ఫ్రాగ్స్ అని కూడా అంటారని వాటి గురించి తెలిసిన వారు చెప్పే మాట. ఈ రంగులో ఉండే కప్పలన్నీ మగ కప్పలేనని, అవి ఆడ కప్పలతో సంభోగ సమయంలో తమ రంగు మార్చుకుంటాయని, నీరు నిల్వ ఉన్న చోట ఈ కప్పలు సంభోగంలో పాల్గొంటాయని చెపుతుంటారు. ఆ విధంగా కప్పలు పసుపురంగులో కనిపించడం సహజమని చెపుతుంటారు. మొత్తానికి స్థానికంగా ప్రత్యేకంగా పసుపు రంగులో కనిపించిన ఈ కప్పలు శనివారం పలువురికి కనువిందు చేసాయనే చెప్పవచ్చు.




# మృతుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల సాయం

గూడూరు, జూన్ 22, ప్రభాతవార్త



మండలంలోని చక్రుతండాకు చెందిన అజ్మీర మల్లానాయక్ ఇటీవల మృతి చెందగా ఆయనతో పాటు కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు అతని కుటుంబ సభ్యులకు తమ తోడ్పాటునందించారు. ఎస్ఎస్‌సి 2003-04 బ్యాచ్‌కు చెందిన మల్లానాయక్ మిత్రులు అతని అకాల మృతి పట్ల ఆవేదన చెందారు. అతని కుటుంబానికి ఏదోవిధంగా సాయపడాలన్న తలంపుతో ఆర్థిక తోడ్పాటునందించేందుకు నిశ్చయించుకున్నారు. తలాకొంత సర్దుబాటు చేయగా అయిన మొత్తం రూ.85,409లను శనివారం మల్లానాయక్ కుటుంబ సభ్యులకు అందజేసారు. అతని ఇంటికి వెళ్లిన పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులను పరామర్శించి మల్లానాయక్‌కు నివాళులర్పించారు. నిరుపేద కుటుంబానికి చెందిన మల్లానాయక్ అకాల మరణంతో అతని కుటుంబం ఇబ్బందుల్లో పడిందని, ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేసారు. ఆర్థికసాయాన్ని అందించిన వారిలో వీర కుమార్, దేవ, చందర్, సుందర్, కోటియా, వనిత, మంగీలాల్, సంపత్, సాంబయ్య, వీరన్న, భిక్షపతి, అనిల్, భోజ్యా, అశోక్, సురేష్ తదితరులు ఉన్నారు

# విత్తనాలు బ్లాక్ చేస్తే కేసులు పెట్టాలి

గంగారం, జూన్ 22, ప్రభాతవార్త

మొక్కజొన్న విత్తనాలను కృత్రిమ కొరత సృష్టించి అధికరేట్లకు అమ్ముతున్న వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా గంగారం, కొత్తగూడ మండలాల కార్యదర్శి పూనెం ప్రభాకర్ డిమాండ్ చేసారు. మండలంలోని పందెం గ్రామంలో శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంకె-30 రకం మక్కజొన్న విత్తనాలను ఒక గంగారం మండలంలోనే 18వేల ఎకరాల్లో సాగు చేస్తారని, ఏజెన్సీ ప్రాంతంలో ఏర్పడుతున్న వాతావరణ పరిస్థితులకు తట్టుకొని నిలబడుతుందని ఇక్కడి రైతాంగం నమ్ముతున్న ఈ మక్క విత్తనాలను సరిపడా అందుబాటులో ఉంచకపోవడం వ్యవసాయశాఖ నిర్లక్ష్యమన్నారు. మక్క విత్తనాలను వ్యాపారులు బహిరంగంగా అధిక ధరలకు విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరమన్నారు. ఈ విశయంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వెంటనే ఎంకె-30 మక్క విత్తనాల కొరతపై సమగ్ర విచారణ జరిపి ఏజెన్సీలోని కొత్తగూడ, గంగారం మండలాల మక్క రైతులందరికీ ఈ విత్తనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనితీరుకు తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు జోగ రామయ్య, నరసయ్య, లక్ష్మయ్య, సురేందర్, సదానందాచారి, కిష్టయ్య, వెంకటయ్య, రామయ్య పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ తరపున మండల అధ్యక్షులు బొల్లపల్లి స్వామి, కార్యదర్శి కుంసోత్ శంకర్, గడుగు నరసింహ ఆధ్వర్యంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పనకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12769 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 52,000 మంది గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమం, వీధిలైట్లు, నీటి విడుదల, వైకుంఠధామాలలో చెత్తాచెదారం శుభ్రపరచడం లాంటి పనులు చేస్తు ఉన్నారని, వీరిలో అత్యధికులు దళితులు, బలహీన వర్గాల వారు. సంవత్సరాల తరబడి పనిచేస్తున్నప్పటికీ పర్మినెంట్‌కు నోచుకోలేక, ఇన్సూరెన్స్ కూడా లేకుండా అతి తక్కువ జీతంతో (8000) చేస్తున్నారని, ఇకనైనా కొత్తగా వచ్చిన ప్రభుత్వం వీరిని ఆదుకొని కనీస వేతనం ఇవ్వాలని, అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులతో సమంగా పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని, కార్మికులను అన్ని విధాల ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లో రైతు రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించి ఒకేసారి రెండు లక్షల రుణమాఫీకి ఆమోదం తెలిపిన సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తాలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేయుటకు కాంగ్రెస్ పార్టీ ఆమోదం తెలపడంతో పది సంవత్సరాల రైతుల నిరీక్షణ ఫలించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, తంగళ్ళపల్లి రవికుమార్, ఇరపాక నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ నాయకులు వినతిపత్రం అందజేత

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరులో ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు కుండే శివ ఆధ్వర్యంలో ఆలేరు మండల విద్య అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుండే శివ మాట్లాడుతూ.. విద్యా అధికారులు నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని ఆరోపిస్తున్నారు. .వినయ్, దిలీప్, చింటూ, సన్నీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక విఆర్ కళాశాలలో డ్రగ్స్ దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ కుమార్, సీఐ రమేష్, ఎస్ఐ వెంకట శ్రీను పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలించడం గురించి అవగాహన మార్గదర్శకాలు సూచించారు. ఈనాటి యువతరాన్ని దారి మళ్లించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైంది. డ్రగ్స్ అలవాటు మానవ శరీరానికి అత్యంత హానికరం, మానసిక క్షీణతకు దారి తీస్తుంది. యువత డ్రగ్స్‌కు బానిసలైతే కలిగే నష్టాలూ, అలవాటు పడకుండా దూరంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. వీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్వీర్యులౌతున్నారు. ఒకసారి దీనికి బానిసలైన తర్వాత దీనిని సంపాదించడానికి ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికి వెనుకాడరు. కావున అడిక్ట్ అయినా వ్యక్తులతో కూడా జాగ్రత్తగా ఉండి హెల్ప్ లైన్ నెంబర్‌కి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, విఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నాలం అయ్యప్ప, సాగర్ రెడ్డి, ముదిగొండ శ్రీకాంత్, సురేష్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# పురాతన విగ్రహాలను పరిశీలించిన దేవదాయశాఖ స్థపతి

కాళేశ్వరం, జూన్ 22, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర మండల కాళేశ్వరం లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయాన్ని శనివారం రోజున దేవాదాయ శాఖ అధికారులు పరిశీలించారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ సరస్వతి ఆలయం యొక్క పరాతన విగ్రహాలు అయినటువంటి సరస్వతి ఇతర విగ్రహాలను భద్రపరుచుట గురించి ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ మారుతి తో దేవాదాయ శాఖ స్థపతి శ్రీ వల్లినయుగం, ఎస్ ఇ మల్లికార్జున రెడ్డి, డిఈ రమేష్, ఎఈ దుర్గాప్రసాద్, చర్చించారు స్వామివారిని దర్శించుకున్న భక్తులు శ్రీ సరస్వతి అమ్మవారి దర్శనం కొరకు వెళ్లే భక్తులు ఆలయం వెనుక



వైపు ఉన్న ప్రసాద శాల నుండి వెళ్లి అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుంది దర్శనం కొరకు వెళ్ళే భక్తులకు సరస్వతి అమ్మవారిని దర్శించుకునేందుకు వీలుగా ప్రహరీ గోడకు ద్వారయు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇట్టి కార్యక్రమాలపై కార్యనిర్వహణ అధికారికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ఆలయ అర్చకులు గ్రామ పెద్దలు కామిడి శ్రీనివాస్ రెడ్డి, మెంగాని అశోక్, తదితరులు పాల్గొన్నారు.




## ప్రమాదకరంగా సెప్టిక్ ట్యాంకులు

-రోడ్డు కు ఆనుకోని నిర్మాణం

భూపాలపల్లి రూరల్, జూన్ 22, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మార్వో ఆఫీస్ నుండి జిఎం ఆఫీస్ కు వెళ్లే రోడ్డు వెంట ఎస్ అండ్ పిసి ఆఫీస్ పక్కకు రోడ్డుకు ఆనుకొని సెప్టిక్ ట్యాంకులు నిర్మించారు. ఈ రోడ్డు వెంబడి నిత్యం వందలాది చిన్న మరియు పెద్ద వాహనాలు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటాయి. ఈ రోడ్డు వెంట సబ్ డివిజనల్ కోర్టు మరియు ఆర్డిఓ, ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీసులో ఉంటాయి నిత్యం వందలాది మంది ప్రజలు రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఈ క్రమంలో ఒకవేళ రోడ్డు పక్కకు దిగే వాహనాలు సెప్టిక్ ట్యాంక్ ను రోడ్డు పక్క నుండి తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## గణపురం మత్స్య సంఘం చైర్మన్‌గా మల్లెబోయిన రాజు

-రసవత్తరంగా జరిగిన మత్స్య సంఘం ఎన్నికలు

-పోలీసుల భారీ బందోబస్తు..

-ఓటింగ్‌లో పాల్గొన్న ఐదుగురు డైరెక్టర్‌లు

గణపురం, జూన్ 22, ప్రభాతవార్త



గణపురం మత్స్య సంఘం సొసైటీ చైర్మన్‌గా మల్లబోయిన రాజును డైరెక్టర్‌లు ఎన్నుకున్న ఎన్నికల అధికారి శైలజ నియామకపత్రాన్ని అందజేశారు. మండలంలో గత మూడు రోజులుగా రసవంతరంగా జరుగుతున్న మత్స్య సంఘం ఎన్నికలు శనివారం ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. ఎన్నికల ఏకగ్రీవానికి డైరెక్టర్‌లు సానుకూలంగా మొగ్గు చూపడంతో అధికారులు పోలింగ్ విధానంలో ఎన్నికలు నిర్వహించగా చైర్మన్ పదవికి మల్లబోయిన రాజు, మల్లెబోయిన ఉప్పలయ్య నామినేషన్ వేయగా మధ్యలోనే పోలింగ్ కేంద్రం నుండి ఉప్పలయ్య నలుగురు డైరెక్టర్‌లు బయటకి వెళ్లిపోయారు. మిగిలిన అయిదుగురు డైరెక్టర్‌లు పోలింగ్ విధానంలో మల్లెబోయిన రాజుకు వారి మద్దతు తెలపడంతో గణపురం మత్స్య సంఘం సొసైటీ చైర్మన్‌గా మల్లెబోయిన రాజు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి శైలజ రాజుకు నియామక పత్రాన్ని అందజేసింది. వైస్ చైర్మన్‌గా గుండ్ల రాజు, కార్యదర్శిగా కొంతం గణపతి ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికల కేంద్రం వద్ద ఎలాంటి అల్లర్లు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసిన బిజేవైఎం నాయకులు

గణపురం, జూన్ 22, ప్రభాతవార్త

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని గణపురం బిజేవైఎం నాయకులు కరీంనగర్‌లోని పార్లమెంటు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకంక్షలు తెలిపారు. ఈసందర్భంగా యునెస్కో ప్రపంచ వారసతకవ సంపద గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, గణపురం కోటగుళ్లను సందర్శించాలని కోరారు. కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర నాయకులు ఎరుకల గణపతి, బిజేవైఎం కళశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బిజేపి మండల నాయకులు మదాస్ మొగిలి, చెలుమాళ్ల ప్రవీణ్ ఉన్నారు.



## పుట్ట మధు అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు..!

-బిఆర్ఎస్ హయంలో భవానిసేన్‌ను నియమించుకుంది పుట్ట మధే..!

-ఎస్సీసెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్

కాటారం, జూన్ 22, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబులపై పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధుకర్ అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ హెచ్చరించారు. కాళేశ్వరం ఎస్సై భవానిసేన్ లైంగిక దాడి విషయంలో మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ శ్రీనుబాబులపై అంటగడుతూ బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. కాళేశ్వరం ఎస్సై భవానిసేన్ సంఘటన జరిగిన వెంటనే సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చర్యలకు ఆదేశాలు జారీ చేసి విధుల నుండి శాశ్వతంగా తొలగింపు చేశారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అధికారంలో ఉన్న పుట్ట మధూకర్ మహాదేవపూర్ ఎస్ఐ 2గా భవాని సేన్‌ను తీసుకొచ్చింది మీరు కాద అని ప్రశ్నించారు. తప్పుడు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న సదరు వ్యక్తిని తీసుకొచ్చి చిట్టచివరికి మానాయకులపై ఆరోపణలు చేయడం హస్యాస్పదంగా ఉందన్నారు. మరోమారు మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ శ్రీనుబాబులపై నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

## మహదేవపూర్ సీఐ రాజేశ్వర్‌రావు బదిలీ..!

మహదేవపూర్(కాటారం), జూన్ 22, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్‌రావును బదిలీ చేస్తూ మల్టీ జోన్-1 ఐజీ రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు.కొద్ది రోజుల క్రితం మహాదేవపూర్ సర్కిల్ పరిధిలో గత కొన్ని రోజుల క్రితం కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ లేడీ హెడ్ కానిస్టేబుల్‌పై అత్యాచారం చేయడం ఆపై జైలుకు పోయి సర్వీస్ నుండి రిమూవ్ కావడం జరిగిన విషయంపై పోలీస్‌శాఖ సీరియస్‌గా దృష్టి సారించింది.ఈ నేపథ్యంలో బాధ్యత రాహిత్య దృష్ట్యా సీఐపై బదిలీ వేసినట్లు సమాచారం.

## ఉరి వేసుకొని యువకుడు మృతి..

-కుళ్లిన మృతదేహం..!

భూపాలపల్లి రూరల్, జూన్ 22, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీలో కొండపర్తి కృష్ణ(29) అనే యువకుడు ఉరివేసుకొని చనిపోయిన సంఘటన చోటుచేసుకుంది. సుభాష్‌కాలనీలో కృష్ణ ఒక్కడే నివాసం ఉంటున్నాడని తెలిసింది. చుట్టుపక్కల వాళ్లకు దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం అందించగా ఇంట్లోకి పోయేసరికి యువకుడు ఉరేసుకొని మరణించినట్లుగా గుర్తించారు. యువకుని మృతదేహం కుళ్లిపోయి ఉంది. యువకుడు మృతికి సంబంధించిన వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.

## కాళేశ్వరం లో నదిహారతి

కాళేశ్వరం జూన్ 22, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలతో ప్రతి నెల పౌర్ణమి రోజున గోదావరి నది హారతి కార్యక్రమం ఆలయ అధికారులు నిర్వహించడం జరుగుతుంది దీనిలో భాగంగానే శనివారం నాడు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం నుండి మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో నది వద్ద వేద పండితులు అర్చకులు నది హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, గ్రామస్తులు సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్ల సొసైటీ చైర్మన్‌పై అనర్హత వేటు..!

-ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా సహకార అధికారి

మల్హర్‌రావు, జూన్ 22, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ చెప్యాల రామారావుపై అనర్హత వేటు వేస్తూ శనివారం జిల్లా సహకార అధికారి శైలజ ఉత్తర్వులు జారీ చేశారు. మండల కేంద్రంలోని తాడిచర్ల కోపరేటీవ్ బ్యాంకులో హౌసింగ్‌లోన్ తీసుకొని చెల్లించకుండా డిఫాల్ట్‌గా మిగిలిపోయారు. ఇదే విషయంపై సంఘం సభ్యుడు ఇప్ప మొండయ్య ఫిర్యాదు చేయడంతో జిల్లా సహకార అధికారి దర్యాప్తు జరిపి సహకార సంఘం సభ్యుడిగా ఛైర్మన్‌గా ఉండి సహకార సంఘం యొక్క బాకీ చెల్లించకపోవడంతో సహకార చట్టం ప్రకారం అనర్హత వేటు వేశారు. ఇదిలా ఉండగా తాడిచర్ల సహకార సంఘంలో ఇప్పటికే ఇద్దరు డైరెక్టర్‌లపై అనర్హత వేటు వేయడం గమనార్హం.

# ఏనుగల్ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నోచుకునేది ఎప్పుడు

**-ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎద్దు రాహుల్**

*పర్వతగిరి, జూన్ 22, ప్రభాతవార్త*




ఏనుగల్ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నోచుకునేది ఎప్పుడు అని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎద్దు రాహుల్ అన్నారు. శనివారం పర్వతగిరి మండలంలోని ఏనుగల్ గ్రామంలో ఉన్నటువంటి ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలను భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎద్దు రాహుల్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో 10 సంవత్సరాలు ఉన్నప్పటికీ విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రైమరీ పాఠశాలలో గోడలు లేక కీటికీలు లేక సరైనటువంటి బాంత్రూలు లేక విద్యార్థులు అనేక విధాలుగా అవస్థలు పడుతున్నటువంటి సందర్భాలు ఉన్నాయి మరియు చెత్తాచెదారంతో ఉండి బయట వరండాలోనే విద్యార్థులు కూర్చొని అన్నం తినాల్సి వస్తుందన్నారు. పాఠశాలలో వండాల్సిన అన్నమును ఇంటి తగ్గర వండుకొని తీసుకొచ్చి విద్యార్థులకు వడ్డిస్తున్నారన్నారు. అదేవిధంగా త్రాగునీరు సౌకర్యం కూడా లేదన్నారు. కాబట్టి ఇప్పటికైనా తక్షణమే మండల విద్యాశాఖ అధికారులు ప్రైమరీ పాఠశాల పైన దృష్టి పెట్టి పాఠశాల భవనాన్ని నిర్మించవలసిందిగా కోరారు. ఈలేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, విష్ణు, ప్రశాంత్, ఆశ్రీఫ్ తదితరులు పాల్గొన్నారు.




## అనుబంధ కళాశాలలు బలోపేతం కావాలి

**- కేయూ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి**

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త :*



అనుబంధ కళాశాలలు బలోపేతం కావాలి అని కేయూ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో అకాడమిక్ ఆడిట్ డీన్ ఆచార్య జి.హనుమంతు అధ్యక్షతన విశ్వవిద్యాలయ పరిధిలోని మూడు ఉమ్మడి జిల్లాల ప్రిన్సిపాల్స్‌తో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్‌తో మాట్లాడారు. క్షేత్రస్థాయిలోని కళాశాలలు బలంగా ఉన్నప్పుడే విశ్వవిద్యాలయం బలోపేతం అవుతుందన్నారు. నూతన కోర్సులు, సబ్జెక్టుల విషయంలో యూనివర్శిటీ అనుబంధం అనుమతి అవసరం అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు. బోధన, శిక్షణ, పరిశోధనపై దృష్టిపెట్టాలని, అన్నారు. విశ్వవిద్యాలయం ఎంపికచేసిన ప్రభుత్వ కళాశాలలను పరిశోధన కేంద్రాలుగా అనుమతి మంజూరు చేసిందన్నారు. కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తామన్నారు. నిబంధనలు పాటించని కళాశాలల అనుబంధాన్ని రద్దుచేస్తామన్నారు. అవసరమైన అటానమస్ కళాశాల ఫలితాలను ఆడిట్ చేస్తామన్నారు. అధ్యాపకుల కొరత, విశ్వవిద్యాలయ పరిధికి ఎక్కువగా, పరిమిత వనరులు ఉన్నప్పటికీ అనుకున్న సమయానికి పరీక్షల నిర్వహణ చేసినట్లు తెలిపారు. కళాశాలల ప్రిన్సిపాల్స్ లేవనెత్తిన సందేహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుంటామన్నారు. ప్రభుత్వ కళాశాలల బోధనా సిబ్బంది మూల్యాంకనంలో పాల్గొనాలని అన్నారు. విద్యార్థులలో జ్ఞానాన్ని పెంచడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. విశ్వవిద్యాలయ పరిధిలో 297కళాశాలలు ఉండగా కేవలం 197కళాశాలల బోధనా సిబ్బంది వివరాలు సంబంధిత పోర్టల్‌లో నమోద చేశారని, మిగతా వంద కళాశాలలు నమోదు చేయలేదన్నారు. మంచి అకాడమిక్ వాతావరణం కల్పించుటలో ఇరువర్గాలు కలిసి పనిచేయాలని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఉన్నతాధికారులతో కూడా సమన్వయం చేసుకుంటామన్నారు. అకాడమిక్ ఆడిట్ డీన్ ఆచార్య జి.హనుమంతు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీనుంచి డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ తరగతులు ప్రారంభమైనట్లు, దోస్త్ ప్రకారం మొదటి సెమిస్టర్ తరగతులు జూలై 1వ తేదీనుంచి ప్రారంభం అన్నారు. కళాశాలల స్టాఫ్‌ను రాటిపై చేయించాలని అన్నారు. యూనివర్శిటీకి చెల్లించాల్సిన వివిధ ఫీజులు సకాలంలో చెల్లించాలన్నారు. కళాశాలలో సంబంధిత రికార్డులు నిర్వహించాలన్నారు. ప్రయోగశాలల నిర్వహణ కూడా ఉండాలన్నారు. అనంతరం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎం.తిరుమలదేవి పరీక్షల నియమ నిబంధనలు, మాల్‌ప్రాక్టిసెస్ సమాచారం, రూల్స్‌పై తెలిపారు. పరీక్షల మార్కులు విశ్వవిద్యాలయ పరీక్షల విభాగంలో అప్‌లోడ్ చేయాలన్నారు. సమాచార నిర్వహణకోసం వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, ఉమ్మడి జిల్లాలకు వేర్వేరుగా సామానిక మాద్యమ వేదికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ విభాగ సహాయ రిజిస్ట్రార్ డా. కోలా శంకర్, జాతీయసేవాపథకం సమన్వయ అధికారి ఆచారన ఈసం నారాయణ, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల వందన సమర్పణ గావించారు.

## అనుమతులు లేని ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాలను సీజ్ చేయాలి

**-ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



అనుమతులు లేని ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాలను సీజ్ చేయాలని ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున అన్నారు. శనివారం వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మాధవ్ రావు ఏఐఎఫ్డిఎస్ గ్రేటర్ వరంగల్ కమిటీ ఆధ్వర్యంలో మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ వరంగల్ పట్టణంలో కొత్తవాడ ప్రాంతంలో ఉన్నటువంటి ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేవు అని ఆయన అన్నారు. ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు ఎలాంటి అనుమతులు లేకుండా విద్యార్థి తల్లిదండ్రులను మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి అడ్మిషన్లు తీసుకోని కళాశాలను నడిపిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని తల్లిదండ్రులను మోసం చేసి ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలను సీజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వానీయమా నిబంధనలను తుంగలో తొక్కి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థి తల్లిదండ్రుల రక్తం తాగుతున్న ఆల్ఫోర్స్ ఛైర్మన్ నరేందర్ రెడ్డిపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఫ్డీఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, గ్రేటర్ వరంగల్ నాయకులు పోలబోయిన రాజు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీ ఘటనకు మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**-పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు**

*ప్రభాతవార్త-బాలసముద్రం:*




దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండలోని అశోక సెంటర్‌లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు ప్లే కార్డ్స్ చేత పట్టి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ మీద ప్రధానమంత్రి మోడీ స్పందించాలని, నీట్ బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని, సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టాలని, పేపర్ లీకేజీకి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ)ను వెంటనే రద్దు చేయాలని, పేపర్ లీక్ అయిన రాష్ట్రాలలో నీట్ పరీక్ష మళ్లీ రీ కండక్ట్ చేయాలని, నేడు శాంతియుతంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇంటిని ముట్టడించిన పిడిఎస్‌యు ఇతర విద్యార్థి సంఘ నాయకులపై ఎలాంటి కేసులు నమోదు చేయకుండా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు వై.దీపక్ మహేంద్ర, ఏ.గోపీచంద్, వి.రాజు, సాయి చరణ్, నాని, గణేష్, శృతి, అనిత, ప్రణవి, కీర్తిక, కృషిక, అనిత, స్పందన, ప్రియ, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## కొంకపాక ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి ఉపకార వేతనానికి ఎన్నిక

*పర్వతగిరి, జూన్ 22, ప్రభాతవార్త*



స్థానిక ఉన్నత పాఠశాల కొంకపాకలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి గద్దల సంతోష్ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో ఉతీర్ణుడై ఉపకార వేతనం పొందటానికి అర్హత సాధించాడు. ఈ సందర్భంగా ఉపకార వేతనం పొందిన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, గ్రామ ఎంపిటిసి మోహన్‌రవు, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ స్వప్న, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ స్కాలర్షిప్ ద్వారా ప్రతి సంవత్సరం 12వేల రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలు లభిస్తాయని తెలియ చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఇలాంటి ఉపకార వేతనాలు పొందడానికి అవకాశాలు ఉంటాయని పిల్లలకు వివిధ ఖర్చులకు చేదోడు వాదోడుగా ఉంటుందని తెలియజేశారు.

## కాలేజీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త :*



కాలేజీ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని కేయూ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విశాల మహేందర్ అన్నారు. శనివారం కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో విద్యార్థులు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందితో కలిసి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.నేతాజీ, సూపరింటెండెంట్ బొల్లిపాక ప్రభాకర్, లైబ్రేరియన్ డాక్టర్ ఎస్.సుజాత, డాక్టర్ సంగాల ఎఫ్రామ్‌రాజ్, సదాశివుడు, మహ్మద్ హుస్సేన్, నర్మద, రాహుల్, పున్నంచందర్, ఆనంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్థశాస్త్ర విభాగంలోకి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 22 ప్రభాతవార్త :*

కేయూ అర్థశాస్త్ర విభాగంలో శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ అర్థశాస్త్ర విభాగాధిపతి ఆచార్య సురేష్‌లాల్ హాజరై క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం వల్ల ఉపయోగాలు వివరించారు. అనంతరం అర్థశాస్త్ర విభాగం ఆవరణలోని పిచ్చిమొక్కలను, చెట్లను చెత్త ఏరివేసి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్‌సాంబశివరావు, డాక్టర్ రాజేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

## డా. పోరిక రవీందర్ నాయక్

## పస్రా మెడికల్ ఆఫీసర్ డా. మధు

**ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :**

మలేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డా. పోరిక రవీందర్ నాయక్ అన్నారు. ములుగు జిల్లాలోనే అత్యంత ప్రమాదకర మైన మలేరియాకి కేంద్ర బిందువు అయిన గోవిందరావుపేట మండలం పస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దేవుని గుట్ట అనే గొత్తికోయ గ్రామాన్ని డా. మధు ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. పస్రా మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో 22 మంది గొత్తికోయ గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎవరికి కూడా మలేరియా వ్యాధి లేదని వైద్యులు తెలిపారు. కాగా కొంత మంది రక్తహీనత తో బాధపడుతున్నారని డా. పోరిక రవీందర్ నాయక్, డా. మధులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆరోగ్య సూత్రాలు వివరించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దోమ తెరలు వాడి దోమ కాటు నుండి రక్షణ పొంద వచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నర్సింగరావు, ల్యాబ్ టెక్నీషియన్ నర్సింగరావు, హెల్త్ సూపర్ వైజర్ పుష్ప, ఎఎన్ఎం సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## నేడు 33 కెవి విద్యుత్ లైన్ మరమ్మతు

### ఏటూరునాగారం నుండి కన్నాయిగూడెం వరకు

### ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు

### కన్నాయిగూడెం మండలం గ్రామాలకు విద్యుత్ నిలిపివేత

### ములుగు డివిజనల్ ఇంజనీర్ పులుసం నాగేశ్వర్ రావు

**ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :**



ఈ నెల 23 వ తేదీన ఏటూరునాగారం నుండి కన్నాయిగూడెం మండలం వరకు 33 కెవి విద్యుత్ లైన్‌లో మరమ్మతులు చేపడుతున్నట్లు ములుగు డివిజనల్ ఇంజనీర్ పులుసం నాగేశ్వర్ రావు తెలిపారు. మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కన్నాయిగూడెం మండలం లోని అన్ని గ్రామాల విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పై కారణం దృష్ట్యా విద్యుత్ నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఈ సందర్భంగా సూచించారు.

# తెలంగాణ రాష్ట్రం, భారతదేశం బిజెపితోనే అభివృద్ధి

## భారత దేశ ఖ్యాతిని పెంచిన నరేంద్ర మోడీ

## మూడోసారి కేంద్రంలో బిజెపి రావడం హర్షణీయం

## వివిధ రాజకీయ పార్టీల నాయకులు బిజెపిలో చేరాలి

## బిజెపి ములుగు జిల్లా నాయకులు పల్ల బుచ్చయ్య



**ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంతో పాటు, భారత దేశం బిజెపి పార్టీతోనే అభివృద్ధి చెందుతుందని బిజెపి ములుగు జిల్లా నాయకులు పల్ల బుచ్చయ్య అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన శనివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధి చెందాలంటే పార్టీలు రాజకీయం చేయకుండా క్రమశిక్షణతో ప్రజా సేవే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. భారత దేశం ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. భారత దేశం ఖ్యాతిని ప్రపంచ దేశాలలో విస్తరింపజేసిన గొప్ప రాజకీయ నాయకుడు నరేంద్ర మోడీ అని ఆయన కొనియాడారు. భారత దేశంలో ఆయన అందిస్తున్న సుపరిపాలన తోనే మూడోసారి ప్రధాన మంత్రి అయి దేశానికి సేవలు అందించేందుకు కొత్త కొత్త ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందిస్తున్నారని ఆయన తెలిపారు. ఆయన సేవలను గుర్తించిన దేశ ప్రజలు మూడోసారి ఓటు వేసి గెలిపించుకొని, ఆయన పట్ల ఉన్న ప్రేమను వ్యక్తం చేశారన్నారు. గడిచిన పదేళ్లలో తెలంగాణ రాష్ట్రానికి వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ఆయన పాత్ర కీలకమని పల్ల బుచ్చయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బాగా పుంజుకుందని, అందుకే ఊహించని రీతిలో ఎంపీ సీట్లు వచ్చాయని ఆయన అన్నారు. బిజెపికి వచ్చిన ఎంపీ సీట్లను చూసి తెలంగాణలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు షాక్ కు గురయ్యాయని ఆయన పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో తెలంగాణ రాష్ట్రంకు వచ్చిన కేంద్రం నిధులు బిఆర్ఎస్ ప్రభుత్వం పక్కదారి పట్టించడం జరిగిందని పల్ల బుచ్చయ్య తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు, మాజీ రాజ్యసభ సభ్యుడు, బిజెపి రాష్ట్ర నాయకుడు గరికపాటి మోహన్ రావు, మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ ల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడానికి కేంద్రం నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బిజెపి ఆధ్వర్యంలో ములుగు జిల్లా అభివృద్ధికి బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం కేంద్ర మంత్రులు, మాజీ ఎంపీల సహకారంతో నిధులు తీసుకు వచ్చేందు పాటుపడుతున్నారని పల్ల బుచ్చయ్య వివరించారు. క్రమ శిక్షణ కలిగిన పార్టీ బిజెపి అని వివిధ రాజకీయ పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు బిజెపిలో చేరాలని బిజెపి ములుగు జిల్లా నాయకులు పల్ల బుచ్చయ్య పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ అనేది అన్ని రాజకీయ పార్టీల వలే కాకుండా ఎంతో నిబద్ధత, డిసిప్లేన్ కలిగి ఉంటుందని, అందులోని నాయకులు కూడా అలాగే ఉంటారని ఆయన పేర్కొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని సన్మానించిన బీఎంఎస్ నాయకులు





**కొత్తగూడెం, జూన్ 22 - ప్రభాతవార్త:**

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఏబీకేఎంఎస్ నాయకులు హైదరాబాద్‌లోని దిల్ కుశ అతిథి గృహంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రి జి. కిషన్‌రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కేంద్ర మంత్రితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సింగరేణి సంస్థకు సంబంధించిన పలు అంశాలపై క్షుణ్ణంగా వారికి తెలియజేశారు. తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. సింగరేణికి నూతన బొగ్గు బ్లాక్‌లు కేటాయించాలని, తెలంగాణ రాష్ట్ర గత ప్రభుత్వం రాజకీయ కారణాలతో బొగ్గు బ్లాక్‌లకు వేలంలో పాల్గొనకుండా సింగరేణి మనుగడకు తీరని అన్యాయం చేసిందని, వెంటనే కొత్త బొగ్గు బ్లాకులను కేటాయించాలని సింగరేణిని కాపాడాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వ సంస్థల ట్రాన్స్‌కో, జెన్కో నుంచి సింగరేణికి రూ.29 వేల కోట్లు బకాయలు ఉనాయని, తగిన చర్యలు తీసుకొని బకాయిలు సింగరేణికి వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణిలో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని, కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్యకోసం కేంద్రీయ విద్యాలయాలు ఏరాపటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవ్ నాయక్, రమాకాంత్, పులి రాజారెడినద, యాదగిరి సత్తయ్య, పవన్‌కుమార్, శ్రీనివాసరాజు, చాట్ల అశోక్, మాదాసి రవీందర్, అన్ని ఏరియాల ఉపాధ్యక్షులు, కార్యదర్శులు కృష్ణారెడినద, అప్పాని శ్రీనివాస్, మొగిలిపాక రవి, నాయని సైదులు, కిషన్, శ్రీధర్‌రెడ్డి, ఊట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంతనపల్లి పెద్దచెరువు మరమత్తు పై నిర్లాక్ష్యమేళా

### సంవత్సరాలు గడిసినా మరమత్తుకు నోచుకోని పెద్దచెరువు

### చెరువు గండి మరమత్తు పై ఇరిగేషన్ అధికారుల,ప్రజా ప్రతినిధుల నిర్లాక్ష్యపు పాత్ర

### ఆదివాసిల ఆడబిడ్డా మంత్రి సీతక్క దృష్టి పెట్టేనా

**ప్రభాతవార్త కన్నాయిగూడెం**

మండలంలోని పెద్ద చెరువుల్లో కంతనపల్లి అతిపెద్ద చెరువు, చెరువు కింద ఆయకట్టు పూర్తిగా గిరిజనులే చేరువుకు గండిపడి సంవత్సరాలు గడిసినా ప్రభుత్వాలు మారిన కంతనపల్లి గ్రామ రైతుల సమస్యను ఇప్పటి వరకు ఏప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు,కంతనపల్లి పెద్ద చెరువు 20 సంవత్సరాలక్రితం గండి పడి చెరువు కట్టకొట్టుకపోయింది.ఆసమయంలో లక్షలరుపాయలతో తాత్కలిక మరమత్తులు చేపట్టారు.అప్పటి గుత్తేదారు నాణ్యత ప్రమాణలు పాటించక పోవడంతో మళ్లి పెద్ద ఎత్తున చెరువుకు గండి పడింది.అప్పటినుండి ఇప్పటి వరకు చెరువు మరమత్తుకు నోచుకోవడంలేదు,ఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు,కంతనపల్లి పెద్ద చెరువు కింద 400వందల ఎకరాల ఆయకట్టు ఉంది,ఈ చెరువు కింద గ్రామస్తులు రెండు పంటలు పండించుకునేవారు,చెరువు కట్ట తెగిపోవటంతో వర్షాకాలం పంట కూడ మధ్యలోనే ఎండిపోయి పంటలు పండటం లేదని గ్రామస్తులు రోదనను వ్యక్తం చేస్తున్నారు.కూతవేటు దూరంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉన్నా ఐటిడిఎ, ఇరిగేషన్ అధికారులు,ప్రజాప్రతినిధులు ఇప్పటి వరకు చెరువు మరమత్తుకు ప్రణాళికలు చేపట్టకుండా నిర్లాక్ష్యంగా వ్యవహరిస్తు గిరిజనుల అభివృద్ధికి ప్రతికూలంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది గిరిజనుల పై కక్షసాధింపు చర్యలా ఉందని, కంతనపల్లి గ్రామస్తులు,గిరిజన ఆదివాసీ సంఘలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కంతనపల్లి ప్రజలు చాలా సార్లు ప్రభుత్వ పెద్దలను,ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి,ములుగు జిల్లా కలెక్టర్ పిర్యాదు చేసినప్పటికి ఎవరు సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టలేదని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఈ సంఘటన చుస్తుంటే ప్రభుత్వాలు,అధికారులు,గిరిజన సమగ్ర అభివృద్ధి



సంస్థ,గిరిజనులపై వ్యవహరిస్తున్నా తీరుకు నిర్లాక్ష్యనికి నిదర్శనంగా నిలుస్తుంది. ఆదివాసిల ఆడబిడ్డ,రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రిసీతక్క,కంతనపల్లి పెద్ద చెరువు మరమత్తు,రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి, ఆ గ్రామం అభివృద్ధిపై ప్రత్యేక చొరవ తీసునోని చెరువు,రోడ్డుల సమస్యను పరిష్కరించాలని ఆ గ్రామ ప్రజలు అంటున్నారు.ఇప్పటికే కంతనపల్లి గ్రామ ప్రజలు మంత్రి సీతక్క వద్దకు చెరువు సమస్యను తీసుకెళ్లినట్లు సమాచారం,సీతక్క విజయంలో,కంతనపల్లి ప్రజల భాగసామ్యం అత్యంత కీలకంగా ఉంటుందన్నా సంగతి తేలిసిందే మరి మంత్రి వర్యులు కంతనపల్లి గ్రామసమస్యలనుపరిష్కరించవలసినా అవసరం ఎంతైనాఉంది, ఇప్పటికైనా కంతనపల్లి పెద్ద చెరువు మరమత్తు,రోడ్డు నిర్మాణ పనులు చేపట్టే దిశా మంత్రి సీతక్క చర్యలు చేపట్టుతుందో లేదో వేచి చూడాలి.

**మాజీ సర్పంచ్ : దబ్బకట్ల శ్రీనువాస్**



గత 20 సంవత్సరాల నుండి చెరువు కట్ట మరమత్తును ఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు,మా గ్రామ పెద్దలు,ప్రజలు రాజకియ నాయకుల దృష్టికి, ములుగు కలెక్టర్,ఐటిడిఏ పివో దృష్టికి, తిసుకెళ్లిన కూడ ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు, మరి ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టి,మంత్రి సీతక్క చెరువు,రోడ్డు సమస్యను పరిష్కరించి మా గ్రామం అభివృద్ధి చెయ్యలని ప్రజల తరుపున వేడుకుంటున్నాను.

# చెట్లు పడితే మేడారం రోడ్లు అస్తవ్యస్తం ...!

### జాతర వెళ్ళే భక్తుల వాహనాలకు ఏర్పడిన ఇబ్బందులు

### చెట్లు తొలగించడంలో తాడ్వాయి గ్యాస్ బండి డ్రైవర్ శ్రమధానం

### మిషన్ భగీరథ పనులతో చెట్లు పడుతున్న వైనం

**మేడారం, ప్రభాతవార్త :**
చెట్లు విరిగి పడితే మేడారం రోడ్డు హస్తవ్యస్తంగా మారుతుంది అంటున్నారు. ప్రతీ రోజు దూర ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు వాహనాలలో మేడారాన్ని సందర్శిస్తున్నారు. శనివారం ఉదయం బాగా గాలిదుమారంతో వర్షం కురిసింది. రోడ్డు వెంబడి గల పెద్ద పెద్ద చెట్లు విరిగి రోడ్డుపై పడ్డాయి. మిషన్ భగీరథ పనుల కోసం అధికారులు రోడ్లుకు ఇరువైపులా కందకాలు తవ్వి వదిలివేశారు. చెట్ల మొదళ్ళలో మట్టి లేకపోవడంతో గాలికి విరిగి పడుతున్నాయి. గుడ్డెలుగుల గుట్ట ఇవతల నుంచి జాగురాళ్ళ గుట్ట వరకు అక్కడక్కడ చెట్లు పడి ఉన్నాయి. మేడారం దర్శనానికి వాహనాలలో వెళ్ళిన భక్తులకు ఆటంకం ఏర్పడింది. దర్శనం అనంతరం తిరుగు ప్రయాణం అయ్యారు. చెట్లు పడిన ప్రదేశానికి చేరుకోగా వాహనాలు నిలిపారు. గంటల తరబడి వాహనదారులు వాహనాలలో ఉండిపోయారు. ఈ విషయం తెలిసినప్పటికి అధికారులు పత్తా లేకుండా పోయారు. తాడ్వాయి నుంచి గ్యాస్ బండి మేడారం వెళ్తున్నారు. గాజురాళ్ళగుట్ట వరకు వెళ్ళగానే రోడ్డుపై అడ్డంగా చెట్లు పడి ఉన్నాయి. వాహనాలు పోకుండా ఆటంకం ఏర్పడింది. వాహనాల నుంచి ప్రయాణికులు దిగి రోడ్డుపై నిలబడ్డారు. గ్యాస్ బండి డ్రైవర్ మల్లేశం బండి దిగి రోడ్డుపై పడిన చెట్లను తొలగించారు. దీంతో వాహనాల రాకపోకలు కొనసాగాయి. మిషన్ భగీరథ పైపులైన్‌ల తవ్వకాలు చేసి మట్టిని కందకాల్లో సరిగ్గా నింపలేదు. చెట్ల మొదళ్లల్లో మట్టి లేకపోవడంతో గాలికి పడుతున్నాయి. భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. ఈ రహదారిలో మూల మలుపులు బాగా ఉన్నాయి. వాహనాలు వేగంగా వెళ్తే ప్రమాదాలు జరుగుతున్నాయి.





ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## తెలంగాణ రాష్ట్ర పోలీసు శౌర్య పతాకంకు ఎంపికైన సీఐ బీ.అశోక్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పోలీసు శౌర్య పతాకంకు ఎంపికైన జాబితాను శనివారం డైరెక్టర్ ఆఫ్ జనరల్ పోలీసు తెలంగాణ విడుదల చేశారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం పీఎస్‌లో పనిచేస్తున్న సీఐ బీ.అశోక్ శౌర్య పతాకానికి ఎంపికయ్యారు. మావోయిస్టు కార్యకలాపాలను నియంత్రించడంలో కృషి చేసినందుకు ధైర్యసాహసాలు ప్రదర్శించిన పోలీసు శాఖ గుర్తించి ఈ పతకానికి ఎంపిక చేశారు. సీఐ అశోక్ బాబు రాష్ట్ర శౌర్య పతాకం ఎంపిక అవ్వడం పట్ల తోటి సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అభినందించారు.

# ప్రతి ఒక్కరికి బదిలీలు సహజం

**-చేసిన సేవలో చిరస్థాయిగా నిలుస్తాయి**

**-గిరిజనులకు సేవ చేయడం నా అదృష్టం ... ప్రతీక్‌జైన్**

**-గిరిజనుల మన్ననలు పొందేలా సేవ చేస్తా .. జితేష్ వీ.పాటిల్**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన తరువాత ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల నుంచి మొదలుకుని అటెండర్ స్థాయి ఉద్యోగాల వరకు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి బదిలీలు అనేది సర్వసాదారణమని, తాను చేస్తున్న కార్యాలయంలో బాధ్యతగా విధులు నిర్వమించి ప్రజలకు తన వంతు సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమని భద్రాద్రి జిల్లా కలెక్టర్, ఇంచార్జ్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి జితేష్ వీ.పాటిల్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి క్యాంపస్‌లో వికారాబాద్ జిల్లాకు జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వెళ్ళిన ప్రతీక్‌జైన్ కుటుంబసభ్యులకు ఏఎస్పీ పరితోష్ పంకజ్, ఐటిడిఏ యూనిట్ అధికారులు సిబ్బంది ఏర్పాటు చేఇన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆయన కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా 11 నెలల వ్యవధిలో గిరిజనులకు తన వంతుగా విశిష్ట సేవలు అందించి అనతికాలంలోనే జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి పొంది మన నుంచి వీడ్కోలు తీసుకుని వెళ్ళిపోవడం కొంత బాధాకరమైన తాను ఆదివాసీ గిరిన కుటుంబాలకు, గిరిజన సంక్షేమానికి, వారి అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రస్తుతం తాను మన దగ్గర నుంచి వెళ్ళిపోయినా గిరిజనులకు ఆయన అందించిన సేవలు తప్పకుండా మనకు, గిరిజనులకు గుర్తుండిపోతాయని అన్నారు. తాను కూడా ఆయన విధంగానే గిరిజనులకు నా వంతు సేవలు అందిస్తానని అన్నారు.

అనంతరం వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయిన ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ .. 2023 జూలై 15న ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు తీసుకున్నానని, 11 నెలల కాలంలో ముఖ్యంగా విద్య,వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించానని, గిరిజన విద్యార్థిని, విద్యార్థులు చదువు వెనుకబడి పోకుండా ఉండడానికి నా వంతు కృషి చేశానని, అలాగే గిరిజన రైతులకు, గిరిజన గ్రామాలలో కరెంటు సౌక్యం కొరకు సహకరించానని, గిరిజనులకు రావాల్సిన బెనిఫిట్స్ అన్ని వచ్చే విధంగా కృషి చేశానని అన్నారు. నేను బాధ్యతలు తీసుకున్న సమయంలోనే గోదావరి వరదలు రావడంతో చాలా మందికి పునరావాసం కేంద్రాలకు తరలించి సౌకర్యాలు కల్పించానని, అలాగే అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, అందరూ సహకారంతో విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేశానని, గిరిజనుల కొరకు విశిష్ట సేవలు అందించిన దానికి ప్రతిఫలంగా నాకు త్వరగానే జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి వచ్చి వికారాబాద్ జిల్లాకు వెళ్ళడం జరిగిందని, ఇన్ని రోజులు నాకు విధులలో సహకరించిన ఐటిడిఏ యూనిట్ అధికారులకు, వార్డెన్‌లకు, అందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. అధికారులకు కానీ, సిబ్బందికి కానీ, కార్యాలయం పరంగా ఏమైనా అత్యవసర పనులు ఉంటే తప్పకుండా నాకు సంప్రదించవచ్చునని, తప్పనిసరిగా నా యొక్క సహకారం అందిస్తానని, ఇన్ని రోజులు నేను ఐటిడిఏలో పని చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, ఏవో భీమ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఆర్సీవో గురుకులం వెంకటేశ్వరరాజు, ఖమ్మం డీడీ విజయలక్ష్మి, ఎస్‌వో సురేష్‌బాబు, డీటీఆర్‌వో ఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏసీఎంవో రమణయ్య, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏపీవో పవర్ మునీర్‌సాషా, ఉద్యానవాదికారి అశోక్, కొండారెడ్డి విభాగం అధికారి నరేష్, జీసీడీవో అలివేలు మంగతాయారు, మేనేజర్ ఆదినారాయణ, ఏటిడిఏవోలు నరసింహారావు, రూపాదేవి, చంద్రమోహన్, జేడీఎం హరికృష్ణ, పర్యవేక్షకులు అని విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు ఎన్ని పెట్టిన ఎదుర్కొంటా

**కార్యకర్తలకు అండగా ఉంటా**

**మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



**క్రైం ఖమ్మం, జూన్ 22, ప్రభాతవార్త:**
ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ అక్రమ పద్దతుల్లో ఎన్ని కేసులు పెట్టిన ఎదుర్కొంటానని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఖానాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు రోజుల క్రితం బారస నాయకుడు కార్పొరేటర్ కర్నాటి కృష్ణను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. శనివారం మాజీ మంత్రి స్వయంగా కృష్ణ గృహానికి వెళ్లి అక్రమ అరెస్టుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్యపడవద్దని సూచిం చారు. బారస పార్టీ ప్రజా ప్రతినిధులకు నాయ కులకు, కార్యకర్తలకు ఎటువంటి ఆపద వచ్చిన కష్టంలో అండగా ఉంటానని పేర్కొన్నారు. అసలు కృష్ణను ఎందుకు ఆరెస్ట్ చేయాల్సి వచ్చిందో పోరాడుదాం అని పోరాటాలకు వెనకాడ వద్దని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కృష్ణ నివాసంలో ఆయన్ను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయ కులు గుండాల కృష్ణ, కూరాకుల వలరాజు, బ చ్చు విజయకుమార్, బిక్కసాని జస్వంత్ చిన్ని, నవీన్, గిరి,షకీనా అప్పారావు,ఉస్మాన్,సాయి పాల్గొన్నారు.

## రూ.5లక్షల విలువ గల ఎండు గంజాయి పట్టివేత

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::**
భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డు నందు ఆర్టీఏ చెక్‌పోస్టు వద్ద ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సీఐ రహిమున్నీసా భేగం సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. తనిఖీ చేస్తుండగా అటుగా వస్తున్న ఓ కారును ఆపి ఎక్కడి నుంచి వస్తున్నారని ఆరా తీయగా పొంతన లేని సమాధానం చెప్పడంతో కారు మొత్తాన్ని తనిఖీ చేయగా గంజాయి ఉండటాన్ని గమనించారు. వెంటనే కారును, కారులోని ఇద్దరు వ్యక్తులను అదుపులోని తీసుకుని ఎక్సైజ్ శాఖ భద్రాచలం కార్యాలయానికి తరలించారు. నిందితుల విచారణ అనంతరం వివరాలను సీఐ వెల్లడించారు. వీరు ఒడిస్సా రాష్ట్రం కలిమెలలో గంజాయిని కొనుగోలు చేసి భద్రాచలం మీదుగా హైద్రాబాద్ తరలిస్తున్నట్లు విచారణలో తేలిందని అన్నారు. గంజాయి 20 కేజీల ఉందని, దీని విలువ రూ. 5లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితుల వద్ద నుంచి గంజాయిని, వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

# బొగ్గు గనుల వేలంతో కార్మికులకు నష్టం

### సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన

*భూపాలపల్లి, జూన్22, (ప్రభాతవార్త)*

కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేయటం ద్వారా బొగ్గు ప్రాజెక్టులను బడా ప్రవేట్ సంస్థలకు అప్పగించి ప్రభుత్వ బొగ్గు రంగ సంస్థలను నిర్వీర్యం చేయటమే కాక కార్మికుల హక్కులను ఉపాధి అవకాశాలను లేకుండా చేయటం జరుగుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమంను చేపట్టారు. ఈసందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి సింగరేణి రక్షణ కోసం సింగరేణి ప్రాంతాల్లో పాదయాత్రలు చేయటం జరిగిందని, మరి ఇప్పుడు సింగరేణిని ప్రవేటీకరణ చేయమని ప్రకటిస్తూనే తెలంగాణలోని బొగ్గు ప్రాజెక్టులను సింగరేణికి కేటాయించకుండా వేలంలో పెట్టారని, ఈ వేలంలో సింగరేణి పాల్గొనకుండా ఆంక్షలు పెట్టారని ఆరోపించారు. దేశంలోని వనరులు, ప్రభుత్వరంగ సంస్థలను దేశ, విదేశీ సంస్థలకు మోదీ ప్రభుత్వం కారు చౌకగా అమ్మి వేస్తుందన్నారు. సింగరేణిలో కార్మికుల సమస్యలను పరిష్కరించటంతో పాటు, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని బొగ్గు రంగంలోని 67 బొగ్గు బ్లాకులను వేలం పాట ద్వారా కార్పోరేట్ సంస్థలకు అప్పగించుటకు కేంద్రం కుట్ర పన్నుతుందన్నారు. బొగ్గు గనుల వేలం పాటలను రద్దు చేసి అట్టి బొగ్గు బ్లాకులను సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఆకుదారి రమేష్, సిహెచ్ రవికుమార్, బాపు, సాంబయ్య, ప్రభాకర్, వంగాల లక్ష్మి, గడప శేఖర్, మేకల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల ఇష్టారాజ్యం

### మొదటి పేజీ తరువాయి

ఉదయం 11 గంటలు దాటినా అధికారులు ఎవరూ తమ సీట్లో ఆశీనులు కాలేదు.మండల అధికారుల తీరుపై దృష్టి కేంద్రీకరించి సేవలందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై కోరఠా ఝులిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 11 గంటలు కావస్తున్న వివిధ సమస్యలపై ప్రజలు తహశీల్దార్ కార్యాలయానికి రాగా అధికారులు పర్యవేక్షణ లోపంతోనే మండల స్థాయి అధికారులు విధుల పట్ల తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ప్రాముఖ్యత కలిగిన వ్యక్తులచే తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు పనులు చేస్తూ సామాన్యమైన ప్రజలకు ఇబ్బంది కలిగించడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ తంతు ఒకరోజు రెండు రోజులు కాదు రోజు ఇదేపరిస్థితి నెలకొంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. అంతేకాకుండా అధికారులు సమయపాలన పాటించక పోవడంతో రిజి స్ట్రేషన్‌లు కూడా ఆలస్యంగానే చేస్తున్నారని లబ్ధిదారులు అంటు న్నారు. పలు సమస్యలపై తహశీల్దార్ కార్యాలయానిని వస్తే రేపు మాపు అంటూ పొంతనలేని సమాధానం చెబుతూ కాలయాపన చేస్తున్నారని సామాన్య ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా పనులు చేయాలంటే డబ్బులు కావాలని అడిగినప్పటికీ డబ్బులు ఇచ్చినాపని చేయడం లేదని పరకాల పట్టణానికి చెందిన ఓ యువకుడు తెలిపారు.ప్రతి రోజు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ పనులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు.







# మాదకద్రవ్యాలపై విద్యార్థులకు లీగల్ అవేర్నెస్

### -సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్

*జనగామ టౌన్, జూన్ 22 (ప్రభాతవార్త) :*

మాదకద్రవ్యాల వాడకంపై జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ బాయ్స్ జూనియర్ కాలేజీలో నిర్వహించిన మాదక ద్రవ్యాలపై లీగల్ అవేర్నెస్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ మాట్లాడుతూ డ్రగ్స్ అంటే ఏమిటీ అని విద్యార్థులను ప్రశ్నించారు. డ్రగ్స్ ఎక్కడినుంచి వస్తాయి, ఎన్నిరకాలుగా తయారవుతాయి, అవి వాడటం వలన విద్యార్థులు ఏవిధంగా నష్టపోతారు. వారి భవిష్యత్ ఎలా పాడవుతున్నది వారికి వివరించారు. విద్యార్థులు డ్రగ్స్ కొనుక్కున్నా అమ్మినా వారి దగ్గర ఉన్నా, రవాణాచేసినా అది నేరమవుతుందన్నారు. ఉదాహరణకు పంట భూమిలో ఎక్కువ ఎగుమతికోసం ఎరువులువాడి భూమి సారం ఎలా తగ్గుతుందో అలాగే మనిషి డ్రగ్స్‌వాడితే ఆరోగ్యం పాడవుతుందన్నారు. విద్యార్థులకు ఎక్కువగా మద్యం, డ్రగ్స్ వాడటం వలన రోడ్డుప్రమా దాలు ఎక్కువగా జరుగు తున్నాయని అన్నారు. దీంతో రిహాబిలిటేషన్ పునరా వృత్తి కేంద్రాలను ఆశ్ర యించాల్సి వస్తుందన్నారు. తప్పు చేసిన వారికి పెద్దవారైనా చిన్నావారైనా శిక్ష మాత్రం తప్పదన్నారు. విద్యార్థులు తోటి వారిని గమనిస్తూ ఉండాలని, ఎవరైనా డ్రగ్స్ తీసుకుంటే ప్రిన్సిపాల్‌కు కానీ పోలీసువారికి కానీ తెలియ చేయా లన్నారు. విద్యార్థులు చదువుమీద మాత్రమే దృష్టిపెట్టాలని సూచించారు. అనంతరం చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ మంచాల రవీంద్ర ఎఫ్ఐఆర్ చార్జిషీట్, ట్రయల్ గురించి విద్యార్థులకు వివరంగా తెలియచేశారు. అలాగే చాలామంది ఎన్‌డీపీఎస్ కేసులలో జైల్లో ఉంటున్నారని అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ ఇ.జ్యోత్స్న తెలిపారు. అదేవిధంగా ఆల్కహాల్ బాటిల్స్‌పైన, సిగరెట్ల డబ్బాలపైన తాగడం హానికరం అని రాసి ఉన్నప్పటికీ తాగుతూనే ఉన్నారని, ఆరోగ్యం పాడుచేసుకుంటున్నారని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాగల శ్రీహరి వివరించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ అనిల్‌బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.





# నేడు ఎల్ఐసి ఏజెంట్ల సమావేశం

*పరకాల, (ప్రభాతవార్త)*

ఎల్ఐసి ఏజెంట్ల సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్లు ఆ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వలిగే లింగారావు, వేములపల్లి కుమార స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్‌లో ఎల్ఐసి ఏజెంట్ల 3వ సర్వసభ్య సమావేశానికి జోనల్ స్థాయి డివిజన్ స్థాయి నాయ కులు పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ సమావేశానికి పరకాల డివిజన్ పరిధిలోని ఎల్ఐసి ఏజెంట్లు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

# తొలకరి చినుకు...ఆరుద్ర పురుగు

### మొదటి పేజీ తరువాయి



ఆరుద్ర కార్తె పేరు వినగానే మొదట గుర్తుకు వచ్చేది ఆరుద్ర పురుగులు, వాతావరణం చల్లబడి తొలకరి జల్లులు కురువగా నేలపై ఇవి ఎర్రగా బొట్టుగా మెరుస్తూ కనిపిస్తాయి. పరకాల ప్రాంతంలో శుక్రవారం రాత్రి ఓ మోస్తారు వర్షం కురిసింది.వర్షాలు కురు స్తుండడంతో ఈ మృగశిర కార్తెలో ఆరుద్ర పురుగులు నేలపై తిరుగుతూ సందడి చేస్తుంటాయి. రైతులకు ఆనందం కలిగిస్తుంటాయి.అన్నదాతలకు మేలు చేసు ఈ పర్యా వరణ నేస్తాలు,ఇప్పటి తరానికి ఇవేవో తెలియదు కానీ పల్లెటూర్లో ఉండే పెద్దవారికి 30 ఏళ్ల పైబడిన వారందరికీ పురుగులు ఏంటో సమాచారం తెలుసు ఇవి రైతులు దుక్కుదున్నా పొలాల్లో సందడి చేస్తాయి.వీటిని రైతులు చంపడు ఇతరులను చంపనియడు. దేవతలకు, వరుణ దేవునికి ప్రతి రూపంగా వీటిని భావిస్తారు కొలుస్తారు.అలాంటి ఆరుద్ర పురుగులు వర్షాలు బాగా పడి కాలం అవుతుంది అనుకుంటేనే మనుషులకు కనిపిస్తాయి.ఈ పురుగులు గ్రామాల్లో పొలాలలో కనిపిస్తే రైతులు సంతోషంగా గంతు లేస్తారు. ఎందుకంటే ఆరుద్ర పురుగులు ఆ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు పడతాయని సంకేతం..చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండు తాయి అనే ధీమా రైతులలో నెల కొంటుంది. ఆరుద్ర పురుగులు మనకు కనిపిస్తున్నాయి..అంటే ఈసారి కాలం అయినట్లే లెక్క. ఆరుద్రలో రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుంది.బీడు వారిన నేలపై తొలకరి జల్లులు పడగానే బిలబిమంటూ ఆరుద్ర పురుగులు నేలపైకి వచ్చేస్తాయి. ఆరుద్ర పురుగులకు రైతులకు అవినాభావ సంబంధం ఉంది.ఎర్రగా బొద్దుగా, చూడముచ్చటగా ఉండే ఆరుద్ర పురుగులు మనిషి స్వార్థం కోసం విచ్చల విడిగా ఎరువులు రసాయనాలు వాడుతూ పుడమి తల్లిని కాలుష్యం కారణంగా మారుస్తున్నాడు.దీంతో వీటి ఉనికికే ప్రమాదం ఏర్పడింది.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### -ఎమ్మెల్యే రామచంద్రునాయక్

*మరిపెడ,జూన్22,(ప్రభాతవార్త)*



ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ అన్నారు. శనివారం మండలంలోని గుండెపూడి గ్రామ శివారులోని డంపింగ్‌యార్డును పరిశీలించి అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు ప్రభుత్వం చెత్తాచెదారాలను గ్రామానికి దూరంగా పడేసేందుకు డంపింగ్‌యార్డులను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధి నుండి కాపాడు కునేందుకు మనం ఉండే ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలన్నారు. గ్రామపంచాయతీ వాహనాల్లోనే చెత్తను వేయాలన్నారు. అధి కారులు ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు. ఎన్నికల హామీలో భాగంగా రూ.2లక్షల రైతు రుణమాఫీని ఆగస్టు 15లోపు చేసేందుకు సిఎం రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. రైతుల సంక్షేమం కొరకు నిరంతరం కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు డి.సైదులు, మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, ఆర్.ఐ శరత్, నంద, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేశవపురం గ్రామపంచాయతీ రికార్డుల తనిఖీ

*దుగ్గొండి, జూన్ 22, (ప్రభాతవార్త)*



మండలంలోని కేశవపురం గ్రామ పంచాయతీ రికార్డులను ఎంపి డివో డాక్టర్ అరుంధతి శని వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గ్రామ పంచా యతీ రికార్డులను పరిశీలించారు. గ్రామా ల్లో ఇంటి, నల్లా పన్నులు వంద శాతం అయ్యే విధంగా చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో పారిశుద్ధ్య పనులపై సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. అనంతరం ఉపాధిహామీపథకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

# అత్యాచార బాధిత మహిళ కానిస్టేబుల్‌కు రక్షణ కల్పించండి

**-ఉద్యోగం నుండి తొలగించబడ్డ భవాని సేన్ గౌడ్ తో మహిళా కానిస్టేబుల్ కు ప్రమాదం...!?**

**-ప్రభుత్వపరంగా తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి...**

**-జాతీయ ఎస్సీ కమిషన్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ కు నివేదిక అందిస్తాం...**

**-దళిత సంఘాల ఆధ్వర్యంలో డీఎస్పీకి ఫిర్యాదు...**



*కాటారం, జూన్ 22, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్లో ఎస్సై ద్వారా అత్యాచారానికి గురైన మహిళా కానిస్టేబుల్ విషయంలో శనివారం దళిత సంఘాల ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ మావిడిపల్లి బాపయ్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్ బొంకూరి మధు, ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు పీక కిరణ్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సీనియర్ నాయకులు పొట్ల పోచయ్య, ఆదివాసి దళిత మహిళ హక్కుల సంఘం మహిళా కన్వీనర్ కుడిమెట్ల సరస్వతిలు, మహిళా కానిస్టేబుల్ కు ఎస్సై ద్వారా జరిగిన ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించినట్లు తెలిపారు. కాళేశ్వరం పోలీష్ స్టేషన్ కు వస్తున్న బాధితుల పట్ల ఆయన వ్యవహరించిన తీరు పలువురిని అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. మహిళా కానిస్టేబుల్ విషయంలో కూడా తనకు అధికారుల అండ ఉందన్న తెగింపుతో ఆమే పట్ల అమానుషంగా ప్రవర్తించారని కమిటి దృష్టికి తీసుకువచ్చారన్నారు. యావత్ సమాజం సిగ్గుపడే విధంగా, పోలీస్ డిపార్ట్‌మెంట్ కు కళంకం తీసుకువచ్చిన ఎస్సైని ఉద్యోగం నుంచి తొలగించడం తగిన శాస్త్రి జరిగిందన్నారన్నారు. కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి దృష్టికి సంఘటనకు సంబంధించిన పలు విష యాలను తీసుకువెళ్లామని, ఆమె కు రక్షణ కల్పించాలని వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.

**-మహిళా కానిస్టేబుల్ కు రక్షణ కల్పించండి...**

కాళేశ్వరంలో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ కు ప్రమాదం జరిగితే దానికి బాధ్యుడు ఉద్యోగం నుండి తొలగించబడ్డ భవాని సేన్ గౌడ్ భాధ్యుడని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ బొంకూరి మధు, ఉత్తర తెలంగాణ, తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ అన్నారు. బాధిత మహిళా కానిస్టేబుల్ కు తొలగించబడ్డ ఎస్సై ద్వారా ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ పరంగా ఆమెకు నష్టపరిహారం చెల్లించాలని, ఆమెకు ఏ ప్రమాదం జరిగిన ఉద్యోగం నుండి తొలగించబడ్డ భవాని సేన్ గౌడ్ బాధ్యుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు పొట్ల పోచయ్య, ఆదివాసీ దళిత మహిళా హక్కుల కమిటీ, రాష్ట్ర అధ్యక్షురాలు సరస్వతి యువైఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు మంతెన చిరంజీవి, చంద్రగిరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*పర్వతగిరి, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోలో భాగంగా రైతు రుణమాఫీ హామీతో రైతులు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని రైతుల పక్షపాతిగా రుణమాఫీ పై సిఎం రేవంత్ రెడ్డి క్యాబినేట్ సమావేశంలో తీర్మాణం చేయ్యడం హర్షనీయం అని జిల్లా పార్టీ ఉపా ధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు రుణమాఫీ అంశానికి సంబందించి సిఎం మరియు క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, సోనియా మాట ఇస్తే శిలాశాసనమేనన్నారు. అదే తరహాలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, అందుకే మంత్రివర్గం రుణమాఫీ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. 2018 డిసెంబర్ నుంచి 2023 డిసెంబర్ 9 వరకు ఉన్న రుణాలన్నీ ఏక కాలంలో మాఫీ చేస్తామని తెలిపిన ముఖ్యమంత్రి తెలిపారని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి కేకులు కోసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రామచందర్, చౌటపల్లి సొసైటీ ఛైర్మన్ గొర్రె దేవేందర్, మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, కల్లెడ సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాసాని సువర్ణ, రంగు జనార్ధన్, రంగు రంజిత్ వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆబర్ల రవి, యాకుబ్ పాషా, రమేష్, యాకూ, రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాని మాకూబ్, నరకుడు రవీందర్, బోట్ల వెంకన్న, పోకల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కేసులపై సమీక్ష జరిపిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు

*వరంగల్,ప్రభాతవార్త:*

వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో జాతీయ ఎస్టీ కమీషనర్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఎస్టీ కేసులపై సమీక్ష జరిపారు. శనివారం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంకు చేరుకున్న జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి ముందుగా కమిషన్ సభ్యులకు పుష్పాగుచ్ఛాలను అందజేసి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం కమిషన్ సభ్యులు వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఎస్టీ కేసుల వివరాలతో పాటు, బాధితులకు అందజేయాల్సి న నష్ట పరిహారంకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కోవడంతో పాటు పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్క రించడంతో బాటు బాధితులకు సత్వరమే నష్ట పరిహారాన్ని అందజేసే విధంగా అధికారులు చొరవ చూపాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అదనపు డీసీపీకి సూచించారు.



## ట్రైబల్ యూనివర్సిటీ చుట్టూ సరిహద్దులు స్తంభాలు ఏర్పాటు చేయాలి

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు, జూన్ 22, ప్రభాతవార్త :** గిరిజన విశ్వవిద్యాలయం స్థలం చుట్టూ సరిహద్దు స్తంబాలు ఏర్పాటు చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం ఎదురుగా గిరిజన యూనివర్సిటీకి కేటాయించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీ కోసం మొత్తం 337 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని, సంబంధిత స్థలాన్ని రెవెన్యూ అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు బదలాయింపు చేయడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం యూనివర్సిటీ ఏర్పాటులో భాగంగా తాత్కాలిక తరగతుల నిర్వహణ ములుగు మండలంలోని జాకారం ట్రైబల్ యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో తరగతులు ప్రారంభ మవుతు న్నాయని తెలి పారు. 337 ఎకరాల స్థలాన్ని ఎవరు ఆక్రమించిన కఠిన చర్యలు తీసుకుంటామని, అందుకే సరిహద్దు స్థంబాలు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జీ, ఆర్డీఓ కె. సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ విజయ భాస్కర్, ఆర్.ఐ విజేందర్, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.






## కేంద్ర సహాయ మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన గోవింద్ సింగ్

*పోచమ్మ మైదాన్, జూన్ 22, ప్రభాతవార్త*



ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అత్యంత భారీ మెజార్టీతో గెలుపొంది కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్‌ని నగర పరిధిలోని 26వ డివిజన్‌కు చెందిన బిజెపి యువ నాయకుడు జాతీయ క్రీడా కారుడు గోవింద్ సింగ్ మర్యాద పూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## రెండు రోజులు నీటి సరఫరా బంద్

### దేశాయిపేట ఫిల్టర్ బెడ్ పరిధిలో పైపులైన్‌కు మరమ్మతులు

*పోచమ్మ మైదాన్, జూన్ 22, ప్రభాతవార్త*

వరంగల్ దేశాయపేట ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ పరిధిలోని పైపులైన్ మరమ్మతు పనులు కొనసాగుతున్నందున రెండు రోజుల (సోమ, మంగళశారం) నీటి సరఫరా ఉండదని, ఆ ఫిల్టర్ బెడ్ పరిధిలోని ప్రాంతాల ప్రజలు సహకరించాలని బల్దియా ఈఈ శ్రీనివాస రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్ పరిధిలోని ప్రాంతాలైన దేశాయిపేట, కొత్తవాడ, ఆటో నగర్, పోచమ్మ మైదాన్, ఎల్‌బి నగర్, కాశీబుగ్గ, కంటి హస్పిటల్, ఎంజిఎం ఆస్పత్రి ఏరియా, కెంఎసి, మట్టెవాడ, వరంగల్ చౌరస్తా, బట్టల బజార్, సంతోషీమాతా కాలనీ, ఏరియా, హంటర్ రోడ్డు, చార్ బౌలి, గోవిందరాజు లగుట్ట, క్రిస్టియన్ కాలనీ, లేబర్ కాలనీ, ఎస్ఆర్‌టి ఏనుమాముల, ఆరేపల్లి, కొత్తపేట, గొర్రెకుంట, కీర్తినగర్, పైడిపల్లి, మొగిలిచర్ల, ధర్మారం ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని, ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని ఈఈ కోరారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*రఘునాథపల్లి, ప్రభాతవార్త :*



విద్యార్థులు చదువుపట్ల ఇష్టత పెంచుకొని ఉత్తమ ఫలితాలు సాధిం చాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. శనివారం కలెక్టర్ రఘునాథపల్లి మండలం ఖిలాషా పురంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాలను అధి కారులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. భోజన, వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అన్ని వసతులతో కూడిన విద్యను అందించేందుకు నిధులను కేటాయించడం జరుగుతున్నదని, కేజీబీ విద్యాలయాలలో అత్యుత్తమమైన ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలియచేశారు. విద్యార్థులు విద్యపట్ల ఇష్టత పెంపొందించుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని వందశాతం ఫలితాలోపాటు 10/10 జీపీఏ సాధించాలన్నారు. అనంతరం మండల అధికారులతో కలిసి పాఠశాల గదులను, విద్యార్థినులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులు నిద్రించే గదికి దోమలురాకుండా మెష్ ఏర్పాటు చేయాలని, పంచాయతీరాజ్ శాఖ డీఈ ని ఆదేశించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ రఘునందన్‌రెడ్డి, డీఈవో కె.రాము, పంచాయతీరాజ్‌శాఖ డీఈ శ్రీనివాస్, కేజీబీవీ ఇన్‌చార్జి అధికారిణి ప్రభ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు అడిషన్

*పర్వతగిరి, జూన్ 22, ప్రభాతవార్త*

తెలంగాణ మోడల్ స్కూల్ పర్వతగిరి నందు 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఆఫ్‌లైన్‌లో డైరెక్టుగా అడ్మిషన్ పొందగలరని పాఠశాల ప్రిన్సిపాల్ పెన్నా శ్రీదేవి తెలిపారు. సొమవారం 24.06.2024 నుంచి నేరుగా పాఠశాల కార్యాలయంలో సంప్రదించగలరని ప్రిన్సిపాల్ పెన్నా శ్రీదేవి తెలిపారు.

# రుణమాఫీ రైతు భరోసాతో రైతన్న కన్నీరు తుడుస్తున్న సీఎం

**- డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రుణమాఫీ రైతు భరోసాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతన్న కన్నీరు తుడుస్తున్నారని జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిన తరువాత ఏ లక్ష్యం కోసం తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో ఏ హక్కుల సాధనకోసం తెలంగాణ రాష్ట్రానికిఉద్యమం నడిపించామో ఆ హక్కుల సాధనలోఓ పది సంవత్సరాల ఫాసిష్ట ప్రభుత్వం తరువాత మొట్టమొదటిసారి ప్రజలకోసం ప్రజాపాలన కొనసాగిస్తున్నటువంటి రైతు పక్షపాతి, రైతుసంక్షేమంకోసం నిరంతరం పనిచేస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం తెలంగాణలో ఉన్నటువంటి రైతన్న అప్పుల ఊబిలో కూరుకపోయి వ్యవసాయం దండగా అనుకునే స్థితినుంచి పండగలా చేసుకునే విధంగా వారి సమస్యలను వారి ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి ఏదైతే ఎన్నికల సమయంలో ఏకకాలంలో 2లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని మాటిచ్చారో ఆ మాట నిలబెట్టడంకోసం ప్రజాస్వామ్యంలో ప్రజల సంక్షేమంకోసం పనిచేయాలి తప్ప రాజకీయాలకోసం కాదని నిరూపించారన్నారు. ఈసందర్భంగా జరిగినటువంటి క్యాబినెట్ తీర్మానంలో ఏకకాలంలో 2లక్షల రూపాయల రుణమాఫీ చేసి అన్నమాట తప్పకుండా సీఎం రేవంత్‌రెడ్డి 2018 నుంచి 2023వరకు ఎవరైతే రుణాలు తీసుకొని ఆర్థిక ఊబిలో కూరుకపోయినటువంటి రైతన్న సన్నకారు చిన్నకారు రైతన్నలను ఆదుకోవాలనే సంకల్పంతో అనేక రకమైన ఆర్థికభారాలు ఉండి గత పదేళ్ళుగా ఆర్థిక విధ్వంసం జరిగి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ప్రజాసంక్షేమానిన మరిచిన ప్రభుత్వాలకు బుద్ధిచెప్పేవిధంగా ఈరోజు గొప్ప నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇంకా వారు ఇచ్చిన సమయం నెలరోజులు ఉన్నప్పటికీ ముందుగానే ఈ నిర్ణయం తీసుకొని ఆ రైతుల కళ్లలో ఆనందం చూడాలని రైతన్నకోసం ఈ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందన్నారు. రైతులకు మంచి ఫలితాలు సాధించే దివలో ఎంత కష్టాన్నైనా ఎదుర్కొని ముందుకు సాగుతామని చెప్పి



ఈరోజు వారి పరిపాలనలో రెండులక్షలు రుణమాఫీ ప్రకటించడం రాజకీయ నిర్ణయాలలో ఒక మైలురాయి అన్నారు. భవిష్యత్‌లో కూడా ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచినటువంటి అన్ని హామీలను కూడా ఇదే స్థాయిలో ప్రజలకు అందేవిధంగా నిరంతరం కృషిచేస్తూ ఒకదాని వెనుకాల ఒకటి నెరవేరుస్తామని అన్నారు. ప్రజల హృదయాలలో సుస్థిరమైన స్థానం సంపాదించుకునే దిశగా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తూ ముందుకు పోతుందన్నారు. గత పదేళ్ల పాలనలో ప్రజలకు, ప్రజాస్వామ్య వాదులకు అమరవీరుల కుటుంబాలకు పోరాటాలు చేసినటువంటి ప్రజానీకానికి అన్నివర్గాల ప్రజలకు ప్రధానంగా రైతులకు చేసినటువంటి అన్యాయాన్ని గుర్తించి ఈరోజు కాంగ్రెస్‌పార్టీకి ప్రభుత్వం పట్టం కట్టినటువంటి ప్రజల కోసం సంక్షేమంతప్ప వేరే యావ వేరే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని. కాంగ్రెస్‌పార్టీని ఏ విధంగా ఐతే ఆశీర్వదించి ముందకు నడిపించారో రానున్న కాలంలో కూడా ఇదేవిధంగా ఆదరించాలని ఆయన కోరారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## కొన ఊపిరి ఉన్నంతవరకు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతా

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*పాలకుర్తి, జూన్ 22 ప్రభాతవార్త :*



కొనఊపిరి ఉన్నంతవరకు బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో శనివారం మాజీ మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ తనపై తప్పుడు ప్రచారాలతో మా నాయకులను, కార్యకర్తలకు అయోమయానికి గురిచేస్తున్నారని, తాను పార్టీ మారే ప్రసక్తే లేదని, పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశానని, 2028లో కేసీఆర్‌ను మరోసారి సీఎంను చేయడమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు.

## శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణం

*చిల్పూర్, జూన్ 22 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలకేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శనివారం సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో అంగరంగ వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి కళ్యాణం నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అధికసంఖ్యలో హాజరై కళ్యాణంను కన్నుల పండువంగా తిలకించారు. స్వామివారి కళ్యాణాన్ని చూసేందుకు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాతలు చిల్పూరు గుట్ట గ్రామ వాస్తవ్యులు కీ.శే.ఆలయం పూర్వ ముఖ్య అర్చకులు శ్రవణ్‌కుమారాచార్యులు జ్ఞాపకార్థం సౌమిత్రిరంగాచార్యులు, జానకిదేవి, శ్రీలత, ఆముక్తమాల్యదా అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నుంచి రూ.2.50లక్షల ఎల్ఓసీ అందచేత

*రఘునాథపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :*



సీఎం సహాయ నిధి నుంచి ఎమ్మెల్యే కడియం శ్రీహరి బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ అందచేశారు. రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామానికిచెందిన కొయ్యడ రచన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సకోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకరాగా సీఎం సహాయ నిధి ద్వారా రూ.2.50లక్షలు వారి కుటుంబ సభ్యులకు శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యేఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధి ద్వారా వైద్యచికిత్సకు తగిన ఆర్థికసాయం బాధితులకు అందిస్తుందన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాంబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఇబ్బందికరంగా మారని పల్లెప్రకృతివనం

*రఘునాథపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :*



అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజాధనం దుర్వినియోగంతోపాటు ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతు విద్యార్థుల పాలిట శాపంగా మారింది. మండలంలోని జాఫర్‌గూడెం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గత ప్రభుత్వం ఆదేశాల ఆధారంగా పాఠశాల ఆటస్థలంలో పల్లెప్రకృతి వనం ను గ్రామస్తులు ఏర్పాటుచేవారు. పాఠశాల ఆవరణలోనే అదేమార్గంలో విద్యార్థులకు టాయిలెట్స్ ఏర్పాటు చేశారు. అది ఇప్పుడు విద్యార్థుల పాలిట శాపంగా మారింది.ప్రస్తుతం పల్లె ప్రకృతి వనం కోతులకు, పాములకు నిలయంగా మారింది. దీంతో పాఠశాలలో చదివే విద్యార్థులు మూత్రవిసర్జన చేయడానికి వెళ్లితే కోతులు ఒకవైపు పాములు మరోవైపు వస్తుండడంతో భయం గుప్పిట్లో విద్యార్థులు ఉంటున్నారు. చేసేదేమీ లేక ధైర్యంతో కర్రలు చేతపట్టుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇలాంటి ప్రకృతి వనం ఏర్పాటు చేయడం వలన పిల్లలు భయంతో పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కనీసం పిల్లలు ఆటలు ఆడటానికి కూడా స్థలం లేదని, కోతులు ఆడుకోవడానికి మాత్రం పల్లెపక్రృతి వనం ఉన్నట్లు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాఠశాలకు ప్రమాదకరంగా మారిన ప్రకృతి వనంను ఈ ప్రదేశం నుంచి తీసి మరోదగ్గర ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అధికారులు స్పందించి పిల్లలకు ఆటస్థలం ఏర్పాటు చేసి న్యాయం చేయాల్సిందిగా గ్రామస్తులు, తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు.

## నేడు పాలకుర్తి ఎమ్మెల్యే రాక

*పాలకుర్తి, జూన్ 22 ప్రభాతవార్త :*

పాలకుర్తి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరవుతారని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్‌నాయకులు, మహిళా నాయకులు, సోషల్‌మీడియా కోఆర్డినేటర్లు, కార్యవర్గసభ్యులు అందుబాటులో ఉండాలని కోరారు.

## నీట్‌పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిని శిక్షించాలని ధర్నా

*జనగామ టౌన్, జూన్ 22 ప్రభాతవార్త :*




నీట్ పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. శనివారం జనగామ జిల్లాకేంద్రంలోని చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు జెండాలు, ప్లకార్డులు పట్టుకొని ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్షను రద్దుచేసి పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష రద్దుచేయాలని నిరాహారదీక్ష

*జనగామ టౌన్, జూన్ 22 ప్రభాతవార్త :*

నీట్ పరీక్షను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేపట్టారు. శనివారం ఎండి.సాధిక్‌అలీ, సాధిక్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, అడ్వకేట్ ఆధ్వర్యంలో నీట్ పరీక్షను రద్దుచేయాలని కోరుతూ జనగామ జిల్లాకేంద్రంలోని చౌరస్తాలోని పోలీసు కంట్రోల్‌రూమ్ ముందు టెంట్ వేసుకొని నిరాహార దీక్ష నిర్వహిస్తు నిరసన తెలియచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్షను రద్దుచేసి పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిపై వెంటనే కఠినచర్యలు తీసుకోవాలని వారు డిమాండ్‌చేశారు. ఈ నిరసన దీక్షలో మాజీ షబాబ్ కమిటీ ప్రెసిడెంట్ ఎండి.అన్వర్, జనగామ జిల్లా సాదిక్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ వర్షారణ్య పరిరక్షణ దినోత్సం సందర్భంగా బాలబాలికలకు అవగాహన సదస్సు

నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వర్షారణ్య పరిరక్షణ దినోత్సవం జూన్ 22 సందర్భంగా బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారవు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ వనరుల విధ్వంసం జరుగకుండా అవగాహ కల్పించడమే ఈరోజు ప్రాముఖ్యత అని తెలియజేశారు. ప్రపంచంలోని వర్షారణ్యాలను రక్షించడం, ప్రోత్సహించడం కోసం ప్రతీ సంవత్సరం జూన్ 22 తేదీన ప్రపంచ వర్షారణ్య పరిరక్షణ దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. 2017వ సంవత్సరంని మొదటి సారిగా ప్రపంచ రెయిన్




ఫారెస్ట్‌డేగా గుర్తించారు. అప్పటినుండి ప్రతీ సంవత్సరం జూన్ 22 తేదీన ఈ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. భూ ఉపరితలంలో మూడింట ఒక వంతు అడవులే ఉన్నాయని అడవులంటే కేవలం పచ్చదనమే కాదు. పలురకాల జీవ, జంతు జాతులకు ఆవాసలని అన్నారు. అడవుల వాతావరణం పైన తీవ్రమైన మార్పులను చూపిస్తాయి వాతీవరణ మార్పు కారణంగగా పర్యావరణ పరిస్థితుల్లో మార్పు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, పిఈటి స్వామి, ఉపాధ్యాయ సిబ్బంది మరియు పాఠశాల బాలబాలికలు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# క్షణికావేశంతో యువత తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు

-ఆత్మహత్య చేసుకున్న అజయ్ కటుంబానికి ఆర్థిక సహాయం

నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త



ఎన్నో ఆశలు ఆశయాలతో మంచి భవిష్యత్తు నిర్మించుకోవాల్సిన యువతీ యువకులు చిన్న చిన్న ఇబ్బందులకు తలొగ్గి క్షణికావేశానికి లోనై ఆత్యహత్యలు చేసుకుని బంగారు భవిష్యత్తును దూరం చేసుకోవద్దని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కోరారు. శనివారం ఆయన నర్సంపేట పట్టణంలోని జ్యోతి బస్ నగర్ కాలనీకి చెందిన యువకుడు కందికట్ల అజయ్ ఆత్మహత్య చేసుకుని చనిపోగా అజయ్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన యువత పాశ్చాత్య ధోరణిలతో చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారని పాలకులు సైతం వాటికే ప్రాధాన్యతను ఇస్తూ యువతకు కావలసిన విద్య ఉపాధి ఇతర సదుపాయాలను కల్పించడంలో వైఫల్యం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలకు ఆత్యహత్యలు పరిష్కారం కాదని మనోధైర్యంతో ముందడుగు వేసి పోరాడి బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆత్మహత్య చేసుకున్న అజయ్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక కాలనీ వాసులతో కలిసి అజయ్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు కుక్కల యాకయ్య, మోటం సురేష్, బండారు మల్లేష్, ఈర్ల రాజు, రతన్, సతీష్, వపన్, అంజి, కాజా స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీ

- నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

నెక్కొండ, జూన్ 22, ప్రభాతవార్త



రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర రైతులందరికీ అన్ని విధాల అండగా ఉంటుందని నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. శనివారం నెక్కొండ మండల కేంద్రంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీపై రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డోనర్నకల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా రైతులకి రెండు లక్షల రుణమాఫికి రాష్ట్ర కేబినేట్ ఆమోదం తెలపడంతో నెక్కొండ మండల రైతుల పక్షాన తెంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఎక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, మెట్టు నరసింహారెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపలాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, ఎండి అన్వర్ పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలి

నెక్కొండ, జూన్ 22, ప్రభాతవార్త

ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోతు వినోద్‌కుమార్ అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజుల పేరుతో తల్లిదండ్రుల నుంచి నుంచి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై, విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని అట్టి విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని, ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కార్యదర్శి బానోతు వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నెక్కొండ మండలంలోని ఎస్టీ హాస్టల్లో ఎస్ఎఫ్ఐ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం 2009ని పకడ్బందీగా అమలు చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రైవేటు విద్యా సంస్థల్లో పేద పిల్లలకు 25 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా కూడా పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లేని పక్షంలో దశల వారిగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.




# విద్యార్థుల భవిష్యత్తుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు

నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త

విద్యార్థుల భవిష్యత్తుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని బిఆర్ఎస్వి నర్సంపేట నియోజకవర్గ నాయకులు సదిరం వినయ్ భాస్కర్ అన్నారు. శనివారం నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం నీట్ పరీక్ష పేపర్ లీక్ సమస్య పరిష్కారానికై భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం(బిఆర్ఎస్వి) నర్సంపేట పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి నర్సంపేట నియోజకవర్గ నాయకులు సదిరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు నీట్ పరీక్ష అవకతవకలపై ఎందుకు స్పందించలేదు? గవర్నర్ చొరవ తీసుకుని ఈ సమస్యను పరిష్కారించాలని అన్నారు. వెంటనే




నీట్ పరీక్షను రద్దు చేయాలన్నారు. దీనిపై వెంటనే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ స్పందించక పోతే రాబోయే రోజులలో బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగ ఉన్నప్పుడు కాలేజీల సంఖ్యను సీట్లను పెంచడం వల్లనే సీట్స్ పెరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్ జనాభా 23కోట్లు, నీట్‌లో 1455 సీట్స్ నేషనల్ పూలోకి వస్తున్నాయ్ 3.8 కోట్ల జనాభా ఉన్న తెలంగాణ 8340 సీట్లతో 1250 సీట్లు నష్టం జరుగుతుందని అన్నారు. అందుకే నీట్ రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు . తెలంగాణలో దాదాపు 75వేల మంది నీట్ పరీక్షా రాసినవారి గురించి సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించటం లేదన్నారు. నేషనల్ పూల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం వైదొలగాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తక్షణమే క్యాబినేట్ సమావేశం నిర్వహించి నీట్ నుంచి విత్ డ్రా కావాలని డిమండ్ చేస్తున్నామన్నారు. గవర్నర్ జోక్యం చేసుకొని రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు నల్ల రవీందర్, మురహరి రాకేష్, విష్ణువర్ధన్, ఎర్ర శ్రీకాంత్, బబ్లూ, అజయ్, పట్టణ మైనారిటీ కోశాధికారి ఎండి బోలే మియా, శంకర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టిక్ ట్యాంకు నిర్మించొద్దంటూ నోటీసులు జారీ

-వార్త కథనానికి స్పందన

చెన్నారావుపేట, జూన్ 22, ప్రభాతవార్త

నిబంధనలకు విరుద్ధంగా చేపట్టబోతున్న సెప్టెక్ ట్యాంక్ నిర్మాణం ఆపాలంటూ అధికారులు మందలించి నోటీసులు జారీ చేసిన సంఘటన మండలంలోని కోనాపురం గ్రామంలో శనివారం నెలకొంది. గ్రామంలోని ఓ వ్యక్తి మంచి నీటి బోర్ పంపు పక్కనే సెప్టెక్ ట్యాంకు నిర్మిస్తుండగా దాని గ్రామస్తులు అడ్డుకోవడంతో ఇదే ఘటన వార్త దినపత్రికలో వచ్చిన విషయం తెలిసిందే. అందుకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే స్పందించారు. గ్రామానికి చేరుకొని నిర్మాణాన్ని పరిశీలించారు. బోరు పంపు చింతనే సెప్టిక్ ట్యాంకు నిర్మించడం సరికాదన్నారు. ఇంటి యజమానికి నోటీసులు జారీ చేసి నిర్మాణం ఆపడం జరిగిందని ఏఈ ఇంచార్జి డీఈ మంగిలాల్ తెలిపారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి రాజు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు

**రోజుకు 600 మందికి పైగా సేవలు**

**అందుబాటులో 24 గంటల పాటు 6 సేవలు**

**54 రకాల ఉచిత రక్త పరీక్షలు**

**రోగులకు ఉచితంగా భోజన సదూపాయం**



*భూపాలపల్లి, జూన్22, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్మించిన 100 పడకల జిల్లా ఆసుపత్రిలో పేదలకు మెరుగైన సేవలు అందుతున్నాయి. గతంలో వైద్య సేవల కోసం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి నుండి జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రికి రోగులు వరుస కడుతున్నారు. రోజుకు 600 నుండి 700 ఔట్ పేషంట్స్ వస్తున్నారంటే సేవలు మరింత చేరవైనట్లు కనబడుతుంది. నిత్యం 24 గంటల పాటు ఆరు విభాగాల్లో సేవలు అందుతుండగా, 12 విభాగాల్లో ప్రతిరోజు వైద్య సిబ్బంది మెరుగైన సేవలను అందిస్తున్నారు. టీ హబ్ ద్వారా 54 రకాల ఉచిత రక్త పరీక్షలు సైతం నిర్వహిస్తుండగా, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక చొరవతో 11 కోట్ల విలువైన ఎంఆర్ఐ సిటి స్కాన్ యంత్రం త్వరలో అందుబాటులోకి రానున్నది. నెలకు కనీసం 100పైగా ప్రసవాలు జరుగుతున్నాయి.

**12 విభాగాల్లో సేవలు......**

జిల్లా ఆసుపత్రిలో డెంటల్, ఈఎన్‌టి, కంటి, చర్మ, ఫిజియోథేరఫి, సైకాలజీ, అనిస్థిషియా, రేడియాలజి, జనరల్ మెడిసిన్, పిడియాట్రిక్, జనరల్ సర్జన్, గైనకాలజిస్ట్, సైకియాట్రిక్స్ వంటి 12 విభాగాల్లో వైద్యులు అందుబాటులో ఉండగా రోజు వారి ఓపికి వచ్చే రోగులకు మెరుగైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణి చేస్తున్నారు. జనరల్ సర్జన్ అందుబాటులో ఉన్నందున ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రతిరోజు మైనర్, మేజర్ సర్జరీలు చేస్తున్నారు. ప్రతి రోజు సుమారు 30 నుండి 50 వరకు ఇన్‌పేషంట్స్ చికిత్స పొందుతున్నారు. వారి కోసం జిల్లా ఆసుపత్రిలో ప్రతి రోజు 2 గుడ్లు, ఉదయం అల్పాహారం, మద్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తుండగా డ్యూటి డాక్టర్‌లకు సైతం నాన్‌వేజ్ భోజనం అందిస్తున్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 140 బెడ్స్ ఉండగా విస్తరించుటకు ప్రణాళికలను సిద్దం చేశారు. అదే విధంగా పోస్టుమార్టం సదూపాయం కల్పించటంతో గతంలో పరకాల సివిల్ ఆసుపత్రికి వెళ్లాల్సి ఉండగా ఆ సమస్య ఇక్కడి ప్రాంత ప్రజలకు తీరింది.

**అందుబాటులో 386 మంది వైద్య సిబ్బంది......**

జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలను అందించటం కోసం 386 మంది వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారు. అందులో 42 మంది డాక్టర్లు ఉండగా 200 మంది స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది సేవలను అందిస్తున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మరింత మెరుగైన సేవలను అందించటం కోసం ఇంకా 203 మంది డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది అవసరం కాగా త్వరలో భర్తీచేసేందుకు ప్రణాళికలను సిద్దం చేశారు.

**టీ హబ్ ద్వారా ఉచితంగా రక్త పరీక్షలు......**

జిల్లా ఆసుపత్రి ఆవరణలో రోగుల కోసం గత ప్రభుత్వం టీ హబ్ డయాగ్నస్టిక్ సెంటర్‌ను ప్రారంభించింది. దీంతో ఆసుపత్రికి వివిధ రకాల వ్యాదులతో వచ్చే వారికి రక్త, ఈసిజీ, ఎక్స్‌రే, అల్ట్రా సౌండ్ స్కానింగ్ వంటి అనేక రకాల పరీక్షలను చేస్తున్నారు. ఈ ఏర్పాటు వలన ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయింది. అంతే కాకుండా మెరుగైన చికిత్సను అందుబాటులో తేవటం కోసం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక చొరవతో 11 కోట్ల విలువైన ఎంఆర్ఐ సిటి స్కాన్ యంత్రం త్వరలో అందుబాటులోకి రానున్నది.

**మెడికల్ కాలేజికి అనుసందానంగా......**

గత ప్రభుత్వం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మెడికల్ కాలేజిని గత విద్యా సంవత్సరంలో ప్రారంభించగా 100 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వారికి భోదన చేయటం కోసం ఆసుపత్రిలో మరిన్ని ఏర్పాట్లు చేయాల్సి ఉంది. ఇందుకు అనుగుణంగా 330 బెడ్స్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంది. మెడికల్ కాలేజి విద్యార్థులకు రెండవ సంవత్సరంలో ప్రాక్టికల్ విద్యను అందించటం కోసం జిల్లా ఆసుపత్రిలో భోదన తరగతులు నిర్వహిస్తారు.

**మెరుగైన సేవలను అందిస్తున్నాం....డాక్టర్ కోడూరి నవీన్‌కుమార్, ఆసుపత్రి సూపరెండెంట్**

జిల్లా ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా పరీక్షలు నిర్వహించి వైద్య చికిత్సలు చేయటం జరుగుతున్నది. ఇప్పటి వరకు ఆరు విభాగాల్లో 24 గంటల పాటు చికిత్సలు అందుబాటులో ఉండగా మిగతా విభాగాల్లో సైతం మెరుగైన చికిత్సలు అందించుటకు నిరంతరం పనిచేయటం జరుగుతుంది. రోగులకు ఉచితంగా రక్తపరీక్షలు నిర్వహించటంతో పాటు ఉచితంగా భోజన సదూపాయం కల్పిస్తున్నాం. సేవల విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదు. శాఖ పరంగా చర్యలు తీసుకుంటాం.

జయశంకర్ వార్త



జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## సేవాలాల్ సేన జిల్లా అద్యక్షులుగా రాజునాయక్

*భూపాలపల్లి, జూన్22, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా సేవాలాల్ సేన జిల్లా అద్యక్షులుగా బానోత్ రాజునాయక్‌ను నియమించినట్లు వ్యవస్థాపక అద్యక్షులు భూక్య సంజీవ్‌నాయక్ ప్రకటించారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అద్యక్షులు భూక్య సంజీవ్‌నాయక్ ఈ ప్రకటన చేశారు. ఈ మేరకు నియామకపు పత్రంను జిల్లా అద్యక్షులుగా ఎన్నికైన బానోత్ రాజునాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్య రమేష్‌నాయక్, నంగావత్ రాజ్‌కుమార్, బి రాజేశ్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు. తన నియామకంకు సహకరించిన రాష్ట్ర నాయకులకు రాజునాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణీలో భూమిలేని వారికి పరిహారం ఎలా ఇచ్చారు..!

**-పట్టా ఉన్న రైతులకు పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు..**

**-రైతులపై సింగరేణి అధికారులు కేసులు పెడతామని బెదిరిస్తున్నారు.**

**-నగరంపల్లి భూనిర్వాసితుల ఆవేదన**

*గణపురం, జూన్ 22, ప్రభాతవార్త*



సింగరేణీలో భూమిలేని వారికి సంవత్సరాలు దాటిన పరిహారం కోసం ఇంకా ఎంతకాలం ఎదురు చూడాలని నగరంపల్లి భూనిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం బాధిత రైతుల భూముల్లో మట్టి తరలించే ప్రయత్నం చేయగా రైతులు వారిని అడ్డుకొని తిప్పి పంపారు. తమ భూములు స్వాధీనం చేసుకొని ఏండ్లు గడుస్తున్నా పరిహారం ఇవ్వకుండా తమ ఇబ్బందులకు గురి చేస్తున్నారని సింగరేణి సిబ్బంది నిలదీశారు. సింగరేణి అధికారులను కలిస్తే రెవెన్యూ వారిని కలవమని చెబుతూ దాటవేస్తున్నారని సుమారు 6ఎకరాలకు ఇప్పటి వరకు పరిహారం చెల్లించలేదని పరిహారం ఇవ్వకుండానే తమ భూముల్లో మట్టి తరలించే ప్రయత్నం చేస్తున్నారని బాధిత రైతులు తమ గోడు వెళ్లబోతున్నారు. అసలైన రైతులకు అన్యాయం జరిగిందని అసలు భూమిలేని వారికి లక్షలాది రూపాయలు ఎలా పరిహారం ఇచ్చారని వారు ప్రశ్నించారు. తాము నిజమైన రైతులమని, తమ వద్ద పట్టాపాస్ పుస్తకాలు కూడా ఉన్నాయని, కావాలనే సింగరేణి అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సింగరేణి రెవెన్యూ అధికారులు సంయుక్తంగా విచారణ జిరపి 318/26,3,4,6సర్వే నెంబర్‌లోని భూములకు వెంటనే పరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యమని వారు సింగరేణి అధికారులను హెచ్చరించారు. సింగరేణి అధికారులు తమపై కేసులు పెడతామని బెదిరిస్తున్నారని, అధికారుల బెదిరింపులకు భయపడేది లేదని నగరంపల్లి రైతులు తెలిపారు. కార్యక్రమంలో గొర్రె రవి, కొండం బక్కయ్య, గొర్రె బాలరాజు, పొన్నగల్లు పోశం, కోడాటి ఎల్లక్క, అంబుల ప్రమీల, అంబుల రవి, గొర్రె ఎల్లయ్య పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సే మోడీ ప్రభుత్వ ధ్యేయం

**-పంటల మద్దతు ధర పెంచడం హర్షనీయం**

**-పిఏసిఎస్ ఛైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి**



*పరకాల, జూన్ 22, ప్రభాతవార్త*

రైతు శ్రేయస్సే కేంద్రంలోని మోడీ ప్రభుత్వ ధ్యేయమని పరకాల పిఏసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 14 పంటల కనీస మద్దతు ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచడం హర్షనీయం అన్నారు. మద్దతు ధరలు పెంపు వలన రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. వరి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.117 పెరగడంతో ఖరీఫ్ సీజన్‌లో క్వింటాలు వరి ధాన్యాన్ని రూ.2300కు కొనుగోలు చేస్తారన్నారు. నువ్వులు రూ.632, కందులు రూ.550, మినుములు రూ.450, పత్తి రూ.501తో పాటు ఇతర పంటలకు మద్దతు ధరలను పెంచారని వివరించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయడం కోసం మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేశంలో సరిపడా బియ్యం నిలువలు ఉన్నప్పటికీ ధాన్యానికి మద్దతు ధర పెంచడం గర్వించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతులను పూర్తిగా విస్మరిస్తుందని విమర్శించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా సరిపడా విత్తనాలు అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్నా ఇచ్చిన హామీ మేరకు ఇంతవరకు రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరికి బోనస్ రూ.500 ఎప్పుడు ఇస్తారని నిలధీశారు. ఇకనైనా రుణమాఫీ చేసి బోనస్ ఇవ్వాలని రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఈ నెల 26న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

*చర్ల, ప్రభాతవార్త :*

ఈ నెల 26న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఛల్లో కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర నాయకుడు గౌని నాగేశ్వరరావు కోరారు. శనివారం చర్ల మండలంలో వివిధ శాఖలలో ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ .. కార్మికుల హక్కులను కాలరాసి కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా వారి బతుకులపై నీళ్లు చల్లుతున్నారని వారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరణ చేసి అమలు చేయకుండా ఉన్నటువంటి పరిస్థితి నెలకొందని, దీనిపై ప్రభుత్వాలు కనీసం స్పందించే పరిస్థితి లేదని వారన్నారు. ఈ సమస్యల పరిష్కారం ఈ నెల 26న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీస్, వెంకట్‌రెడ్డి, నవీన్, వీరబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# బలహీన వర్గాల కోసమే భూపోరాటాలు

<u>మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్22,ప్రభాతవార్త</u>




బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు బొక్కల భాస్కర్ అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలోని బట్టు అంజన్న నగర్, కనకన్న నగర్‌లో కలనీవాసులు సుమారు 80కుటుంబాలు సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి పెద్దచంద్రన్న వర్గంలో చేరినట్లు తెలిపారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మధార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసి ప్రజల జీవన విదానంలో మార్పు తీసుకరావడం కోసం ఎన్నో పోరాటాలు చేసి అనేక త్యాగాలకు సిద్దపడ్డ చరిత్ర పార్టీకి, నాయకులకు ఉందన్నారు. సమాజంలో జరుగుతున్న రుగ్మతలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మొగిలి ప్రతాప్‌రెడ్డి, జిల్లా నాయకులు ఉపేంద్రచారి, కోటక్క, సోమన్న, కాలనీవాసులు సట్ల యాకన్న, ఐలయ్య, సాయిలు, సతీష్, ఉప్పలయ్య, బాల్య, మంగ్య, జ్యోతి, అనిల్, స్వప్న, జయమ్మ, వీరన్న, పాపన్న తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## 25న మండలస్థాయి స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్ల ఎంపిక

<u>కురవి,జూన్22,ప్రభాతవార్త</u>

స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశం కొరకు ఈ నెల 25న మండలస్థాయిలో ఎంపిక చేయడం జరుగుతుందని ఎంఈవో పూల్‌చంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 3వ తరగతి ఉత్తీర్ణులై 4వ తరగతి చదువుతున్న వారు 01-09-2015 నుండి 31-08-2016 మద్య జన్మించిన వారు మాత్రమే అర్హులన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు స్టడి, బర్త్ సర్టిఫికెట్ పత్రాలను హాజరుకావాలన్నారు. ఫిజికల్ టెస్ట్ ప్రావీణ్యం ఆధారంగా జిల్లాస్థాయికి పంపడం జరుగుతుందని తెలిపారు.

## ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

<u>మహబూబాబాద్,జూన్22,ప్రభాతవార్త</u>



ఎస్ఎస్ఎ కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న డిమాండ్ చేశారు. శనివారం జిల్లాకు వచ్చిన మంత్రి సీతక్కకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు తమను రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డియంఎల్‌టి రమేష్, రాజశ్రీ, హసీనా, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామిని దర్శించుకున్న పౌరసంబందాల శాఖ డైరెక్టర్

<u>కురవి,జూన్22,ప్రభాతవార్త</u>



రాష్ట్ర పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ జగన్ శనివారం కుటుంబ సమేతంగా మండలకేంద్రంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వంశం పారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్ వారికి స్వాగతం పలికారు. అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, శివుడు, విజయ్, అభిలాష్, శ్రీనివాసులు, పుణ్యమూర్తి, తేజశర్మ, ఆలయ సిబ్బంది రవి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న మృతి తీరని లోటు

<u>బయ్యారం,జూన్22,ప్రభాతవార్త</u>



తెలంగాణ ఉద్యమకారుడు గోపగాని వెంకన్న(60) అనారోగ్యంతో శనివారం మరణించాడు. పిడియస్‌యు కార్యకర్తగా, ఆ తర్వాత ఎం.ఎల్ పార్టీ కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించి టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి ఆ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా మండలంలో కీలకపాత్ర పోషించాడు. అతని మరణం ఉద్యమకారులకు తీరని లోటని ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, సంతాపం, సంఘూభావం వ్యక్తం చేశారు.

## ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

<u>నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త</u>



ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. శనివారం నర్సంపేట ఆర్డీవో ఆఫీసులో ఏవోకి (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య) ఏఐఎఫ్‌డీఎస్ ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, డివిజన్ కార్యదర్శి మార్తా నాగరాజ్, ప్రజా సంఘం నాయకుడు కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో విపరీతంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అమ్ముతున్నారని వాటిపై అధికారులు నిఘాపెట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ప్రైవేట్ స్కూళ్లలో నిరుపేదలైన ఎస్సీ బీసీ మైనారిటీ విద్యార్థులకు 25% ఉచిత విద్యను అందించాలని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలని పర్మిట్ దాటిన వాహనాలను సీజ్ చేయాలని ఫిట్నెస్ లేని డ్రైవర్లను తొలగించి అనుభవజ్ఞులైన డ్రైవర్లను కేటాయించాలి అన్నారు. కాలం చెల్లిన వాహనాలను నిలిపివేయాలి. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలన్నారు. సరైన స్కూల్ భవనాలు సకాలంలో పాఠ్య పుస్తకాలు, విద్యార్థులకు అందించాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి రెగ్యులర్ ఎంఈఓలను నియమించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్ళపల్లి రాకేష్, కొత్తకొండ అజిత్, సాంబారి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్‌యార్డును పరిశీలించిన చైర్ సర్పన్

<u>నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త</u>

డంపింగ్ యార్డును శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్ పరిశీలించారు. పట్టణంలో వెలువడే చెత్తను ట్రాక్టర్స్, ట్రాలీ ఆటోల ద్వారా ప్రతి రోజు డంప్ యార్డును తరళించడం జరుగుతుంది. కొద్ది రోజులుగా డంప్ యార్డు చెత్తతో పూర్తిగా నిండిపోవడం జరిగిన విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ యార్డును పరిశీలించారు. యార్డు వద్ద ఉన్న చెత్తను చదును చేపించడం జరుగుతుంది. ఇట్టి పనులను దగ్గర ఉండి పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో కమీషన్ జీ.శ్రీనివాస్, సానిటరి ఇన్‌స్పెక్టర్, సానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన నూతన డీసీపీ

<u>పాలకుర్తి, జూన్ 22 ప్రభాతవార్త :</u>



పాలకుర్తి మండలకేంద్రంలో వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ శనివారం పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈసందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. మెన్ బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాలకుర్తి పట్టణంలోని రాజీవ్‌చౌరస్తాలో పర్యటించి ట్రాఫిక్ నిబంధనల గురించి పలు సూచనలు అందచేశారు. కార్యక్రమంలో వర్దన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, ఎస్ఐలు ప్రసన్నకుమార్, లింగారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తోటి మిత్రునికి ఆర్థికసాయం అందచేత

<u>చిల్పూర్, జూన్ 22 ప్రభాతవార్త :</u>



చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామంలో పదవ తరగతి వరకు తమతో చదువుకున్న తోటిమిత్రుడు పంగ సురేష్ తల్లి పంగ వెంకటలక్ష్మి అనారోగ్యంతో మరణించగా ఈవిషయం తెలుసుకున్న మిత్రులు సురేష్‌ను శనివారం పరామర్శించి రూ. 8వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈకార్యక్రమంలో కె. రమేష్, టి. నాగరాజు, పి. శేఖర్, పి. రాఖేష్, బి. రాఖేష్, ఇ. ప్రవీణ్, జి. రాజు, శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం

<u>జనగామ టౌన్, జూన్ 22 ప్రభాతవార్త :</u>

జనగామ విద్యుత్‌సబ్‌స్టేషన్ పరిధిలో నేడు (ఆదివారం) విద్యుత్‌సరఫరాలోఅంతరాయం కలుగుతుందని జనగామ టౌన్ ఏఈ శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని చెట్లకొమ్మలు లైన్‌కు తాకుతున్నవి తొలగించుటకు గాను బాలాజీనగర్, జ్యోతినగర్, అలాగే కళ్లెం కమాన్ వైపు, సెంట్‌మేరీ స్కూల్, కోటిరత్నం హాస్పటల్ సంబంధిత తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు 9గంటలనుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అంతరాయం జరుగుతుందని, మెరుగైన సేవల కోసం విద్యుత్‌శాఖ సిబ్బందితో సహకరించాలని కోరారు.

## 12వ వార్డులో పిచ్చి మొక్కలను తొలగించిన కౌన్సిలర్

నర్సంపేట, జూన్ 22, ప్రభాతవార్త



నర్సంపేట మున్సిపాలిటీ 12వ వార్డు ఎన్టీఆర్ నగర్‌లో రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని 12వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ పాషా ఆధ్వర్యంలో కాలువలో ఉన్న పిచ్చి మొక్కలను పేరుకుపోయిన మట్టిని జెసిబితో శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## శతాదిక వృద్ధుడు మృతి

దుగ్గొండి, జూన్ 22, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన కన్నం ఎల్లయ్య(110) శతాదిక వృద్ధుడు శనివారం మృతిచెందారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపిపి బూర్గు రవీందర్ పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా అనగారిన కులాల రాష్ట్ర మాజీ అధ్యక్షులు బొటికె సంజీవ, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు కొలగాని రవి, గై రవీందర్‌లు పరామర్శించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, జూన్ 22, ప్రభాతవార్త



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన బండారి లక్ష్మణ్ గుండెపోటుతో ఇటీవల మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని బిఆర్‌ఎస్ నాయకులు శనివారం పరామర్శించి ఓదార్చారు. మృతుడి కుటుంబానికి రూపాయలు 48వేలు ఒక క్వింటా బియ్యం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో సొసైటి మాజీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నాతి వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ జంగ రాజిరెడ్డి, సొసైటి డైరెక్టర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, బండారి రఘుపతి, బైరెడ్డి జీవన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రాజిరెడ్డి, జంగ రంగారెడ్డి, నర్ర రమణారెడ్డి, చెన్నూరి కృష్ణారెడ్డి, మామిడాల వేణు, గొల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎంకు ఘనసన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఇటీవల యూరప్ దేశాల అధికారిక పర్యటనను విజయవంతంగా ముగించుకొని విచ్చేసిన సందర్భంగా శనివారం ఏరియా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బ్రాంచి నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. తొలుత పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వై.రాంగోపాల్, మేకల ఈశ్వరరావు, పుల్లారావు, ఆవుల నాగరాజు, సురేందర్, అబ్దుల్ సుబానీ, రాజశేఖర్, శివ, ఇమాముద్దీన్, కృష్ణ, రవిశంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాటకు కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి**

పరకాల, జూన్ 22, ప్రభాతవార్త



ఇచ్చిన మాటకు కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ ప్రకటించిందని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. రైతుల కోసం 31వేల కోట్లతో ఏకకాలంలో ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేసి అన్నదాతను రుణ విముక్తున్ని చేస్తున్నందున కృతజ్ఞతగా పరకాలలో శనివారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మాజీ శాసనసభ్యులు మొలుగూరి భిక్షపతి, మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన హామీలన నెరవేర్చుకుంటూ క్యాబినెట్ సమావేశంలో రైతు రుణమాఫీని ప్రకటించారన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల లోపే ఇచ్చిన హామీలను నెరవేర్చిందని తెలిపారు. గత ప్రభుత్వాలు రైతులను పట్టించుకోకుండా అప్పుల పాలు చేశారని విమర్శించారు. లోటు బడ్జెట్ ఏడు లక్షల కోట్లు ఉన్నప్పటికీ రైతుల కోసం ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రైతులందికీ రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాలు, రైతులు, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు సారయ్య, నల్లెల్ల జ్యోతి అనిల్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మచ్చ సుమన్, సమన్వయ కమిటీ సభ్యులు రాజేశ్వర రావు, రంజాన్ అలీ, మెర్గు శ్రీశైలం, దార్న వెంకటస్వామి, చందుపట్ల రాఘవ రెడ్డి, చిన్నలా గోనాధ్, దార్న వేణుగోపాల్, మడికొండ శ్రీనివాస్, బొమ్మకంటి చంద్రమోగిలి, బొచ్చుచిరంజీవి, బండారు కృష్ణ, మార్క రజినీకాంత్, మడికొండ సంపత్, ఏకు బొబ్బిలి, బొచ్చు మోహన్, మరియు పరకాల పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వికృతంగా పట్టణ ప్రకృతి వనం

**-పిచ్చి మొక్కలతో వెక్కిరిస్తున్న ఆహ్లాదం**

**-నిర్లక్ష్య నిర్వహణ ధోరణిలో అధికారులు**

పరకాల-(ప్రభాతవార్త:




పట్టణ వాసులకు ఆహ్లాదాన్ని పంచేందుకు ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనం వికృతంగా తయారైంది. ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలతో పచ్చదనాన్ని వెక్కిరిస్తోంది. పరకాల పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల సమీపంలో పట్టణ ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రకృతి వనంలో ఆహ్లాదాన్ని పంచేందుకు ఒక్క మొక్కను నాట లేదు. పట్టణ ప్రకృతి వనాల అభివృద్ధి కోసం గ్రీన్ బడ్జెట్ కింద నిధులు కూడా కేటాయించారు. ఇవన్ని సక్రమంగా నిర్వహించి ఉంటే ఎంతో ఆహ్లాదాన్ని పంచేది. కానీ ఈ పట్టణ ప్రకృతి వనంపై అధికారులకు చిత్తశుద్ధి కరువై పోయి ంది. నిర్వహా నపై నిర్లక్ష్యం గా వ్యవహరించడంతో ప్రకృతి వనం కాస్త వికృతి వనంగా మారింది. వనంలో ఒక్క మొక్క కనిపించడం లేదు. పట్టణ ప్రకృతి వనంలో గడ్డి, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. పిచ్చి మొక్కల పచ్చదనంతో ప్రకృతి వనం అధికారుల నిర్లక్ష్యాన్ని వెక్కిరిస్తోంది. వార్డు కౌన్సిలర్ సైతం కన్నెత్తి చూడకపోవడంతో ప్రకృతి వనం నిర్వహణ అధ్వాన్నంగా తయారైంది. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రకృతి వనాన్ని ఆహ్లాదంగా మర్చాలని స్థానికులు కోరుతున్నారు.



# తొర్రూరు వార్త

## ఉజ్వల భవిష్యత్‌కై కళాశాలలో చేర్పించండి

నెల్లికుదురు, జూన్ 22, ప్రభాతవార్త



10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్దులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించి లక్ష్యంతో కూడిన వారి ఉజ్వల భవిష్యత్‌కై తల్లితండ్రులు స్వచ్ఛం ధంగా ముందుకు రావాలని కళాశాల అద్యాపకులు కందికొండ బాబు, భూక్య నాగేశ్వర్‌రావు, సుధాకర్‌లు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని వివిద గ్రామాల్లో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్ధుల తల్లితండ్రుల వద్దకు వచ్చి కళాశాలలో ఉన్న ప్రత్యేకతల గురించి వివరిస్తూ ఇంటర్మీడియేట్‌ను మీపాప/బాబును ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివించండి విస్తృత ప్రచారం చేస్తున్నారు. తమ కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు కళాశాల నుండి ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కాలర్ షిఫ్, బస్‌పాస్, క్రీడల్లో రాణించిన విద్యార్దులకు ప్రోత్సహకం, ఎన్ఎస్ఎస్ శిభిరం నిర్వహణ, అదునాతన లాబోరేటరి, సుదీర్ఘ అనుభవం కలిగి అద్యాపక బృందంచే విద్యాభోదన, స్టడీ అవర్సు నిర్వాహణ, వారంతపు స్లిప్ టెస్టులతోపాటు చదువులో వెనుకపడిన విద్యార్ధులపై ప్రత్యేక శ్రద్ద వహించడం జరుగుతుందని, మీ పిల్లల ఉజ్వల భవిషత్‌కై తమ కళాశాలలో ఏలాంటి అడ్మిషన్ పీజులేని అడ్మిషన్లకై ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తల్లితండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## కలర్లు వేశారు, బేసిన్లు మరిచారు

దంతాలపల్లి, జూన్ 22, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఆర్టీసి భస్టాండ్ పరిస్దితి పైన పటారం, లోన లోటారం అన్నచందంగా ఉంది. వివరాల్లోకి వెళితే...ఆర్టీసి భస్టాండ్ ఆవరణలో పాత బాత్రూలకే బయట కలర్లువేసి, కొత్త వాటిలాగా కలరింగ్ ఇచ్చారు. ప్రయాణీలు తీరా వాటిని ఉపయోగించుకోవడానికి భస్డాండ్‌లోకి




వెళ్ళిన ప్రయాణీకులు పరిస్దితి చూసి అవాక్కవుతున్నారు. కలర్లను చూసి భస్టాండ్ వచ్చిన ప్రయాణీకులు బాత్రూమ్‌లను చేసి అమ్మయ్య బాత్రూమ్‌లు ఉన్నాయిలే అని అందులోకి వెళ్తె అందులో మరుగుదొడ్లకు కనీసం బేసన్లు కూడ బిగించకపోవడంతో పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాత్రూంలను పూర్తి చేయించి వినియోగంలోకి తెచ్చెలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వార్షిక బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలు

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం అంకురార్పణ, హోమం, మధ్యాహ్నం 12 గంటలకు ధ్వజారోహణం(గరుడ ముద్ద) కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, అర్చకులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## యాదాద్రి ఆలయంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వ్యక్తిని సస్పెండ్ చేసిన ఈవో

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో అతి ముఖ్యమైన విభాగం అయిన లీగల్ అండ్ లీజెస్ విభాగమునకు సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తూ అధికారుల ముందస్తు అనుమతులు గానీ, ఏలాంటి సమాచారం గానీ తెలుపకుండా తన యొక్క విధులకు గైర్హాజరగుచూ కార్యాలయ ఫైల్స్ నిర్వహణకు, కోర్టుకు సంబంధించిన కేసుల నందు తీవ్ర ఆటంకం కలిగించినందుకు గాను ఎ.సత్యనారాయణ శర్మని విధుల నుండి సస్పెండ్ చేసినట్టుగా ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు. ఇకపై తమ తమ విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించే వారిపై శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకొనబడుతుందని, ప్రతి ఒక్కరు తమ విధులను సక్రమంగా నిర్వహించాల్సిందిగా తెలిపారు..

## పాల సంఘం చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన గుడిపాటి మధుసూదన్ రెడ్డి

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామ పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార సంఘం చైర్మన్‌గా రెండవసారి గుడిపాటి మధుసూదన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన డైరెక్టర్లుగా గుండా ఆంజనేయులు, జేరిపోతుల చంద్రయ్యను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా గుగులోతు ధూప్ సింగ్ నాయక్ వ్యవహరించారు. ా నూతన చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. మాజీ చైర్మన్ నరేందర్, డైరెక్టర్లు ఊర్లె రాజాలు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, ఇటికాల బాల నరసయ్య, కానుగు శీను, మాజీ డైరెక్టర్లు బర్మా చంద్రయ్య,శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వాటర్ ఫిల్టర్ వేలంపాట

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని గ్రామపంచాయతీ వాటర్ ఫిల్టర్‌ను శనివారం గ్రామ ప్రత్యేక అధికారి, మండల తహసిల్దార్ గుగులోతు దేశ నాయక్ ఆధ్వర్యంలో వేలంపాటను నిర్వహించారు. 2024-25 సంవత్సర కాలానికి గ్రామానికి చెందిన బెజ్జనమైన నర్సింలు రూ.47వేలకు వేలంపాటలో తీసుకున్నారు. ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:





యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల వద్ద, ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఒకే దఫా రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషమన్నారు. ఈ సంతోషకరమైన వార్తతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు జైజైలు కొడుతున్నారని, వ్యవసాయం దండగ అనే సందర్భం నుండి వ్యవసాయం పండగల చేసుకునే విధంగా సీఎం చేశారన్నారు. రైతులను అభివృద్ధి చెందే విధంగా ఈ ప్రభుత్వం చూస్తుందన్నారు. ఆలేరు నియోజకవర్గం రైతుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఆర్టీఏ అధికారులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి, బొమ్మలరామారం మండల కేంద్రాల్లో శనివారం భువనగిరి ఆర్టీఏ అదికారులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఆనంద్ శ్యాంప్రసాద్, ఇమ్రాన్‌లు మాట్లాడుతూ.. సరియైన పత్రాలు లేని మూడు స్కూల్ బస్సులను, ఒక గూడ్స్ లారీ వెహికల్‌పై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌లో హ్యాండ్ ఓవర్ చేసినట్టు తెలిపారు. వాహనదారులు వాహనానికి ఫిట్నెస్ సర్టిఫికెట్, పర్మిట్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, టాక్స్, ఆర్‌సి, డ్రైవర్‌కు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆటో వాహనదారులు తప్పనిసరిగా పది రోజుల్లో టాక్స్ సరియైన పత్రాలు కలిగి ఉండాలని, లేనియెడల కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఆటోలో పరిమితి మించి మందిని ఎక్కించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డి, హోంగార్డులు మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాడోతు సుధాకర్ నాయక్

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం బిలియా నాయక్ తండ గ్రామపంచాయతీకి చెందిన గుగులోతు సత్తెమ్మ మరణించడంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సహాయాన్ని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాడోత్తు సుధాకర్ నాయక్ మృతురాలి భర్త రాములకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైత్రి బంజారా యూత్ అధ్యక్షులు నరేందర్ నాయక్, ధర్మేందర్ నాయక్, నరసింహా నాయక్, రాజు నాయక్, రమేష్ నాయక్, శ్రీకాంత్, నరేందర్, రాము, నవీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి పట్టణ పరిధిలోని రాయిగిరిలో శ్రీరామ్ లలిత అనారోగ్యంతో మరణించడంతో శనివారం, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఈదులకంటి కర్ణాకర్ ఆధ్వర్యంలో దీన్ దయాల్ జి ఫౌండేషన్ ద్వారా ఆమె కుటుంబ సభ్యులకి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ఉడత భాస్కర్, నల్ల మాస వెంకటేశ్వర్లు, బెజ్జెంకి రామకృష్ణ రెడ్డి, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి గాయపాక పృధ్వీరాజ్, మెడబోయిన ప్రభాకర్, ఎరుపుల శివ, తుమ్మల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు

పెన్‌పహాడ్,22జూన్,ప్రభాతవార్త:



ఈ 19,20 తేదీల్లో మండల కేంద్రంలోని సత్యగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులకు సహకరించిన అందరికీ ధన్యవాదాల తెలయజేస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు.శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ రాజకీయ శిక్షణ తరగతులకు 345మంది ప్రతినిధులు పాల్గొన్నారని,పలువురు పలు అంశాలను బోధించారని తెలిపారు.ఈ శిక్షణ తరగతులు రానున్న కాలంలో ప్రజా ఉధ్యమాలకు ఎంతో ఉపయోగ పడతాయన్నారు.ఈ శిక్షణ తరగతులకు అన్ని రకాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికి , రెండు రోజుల పాటు క్లాసుల నిర్వహణకు సహకరించిన యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కమిటి సభ్యులు వీరబోయిన రవి,గుంజా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పాలనను పరుగులు పెట్టించాలి

మొదటి పేజి తరువాయి

పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలు, శాఖల పనితీరుపై ప్రతి పదిహేను రోజులకోసారి సమీక్ష నిర్వహించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌కు సూచించారు. శాకల వారిగా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. డ్రగ్స్, గంజాయి మూలంగా రోజురోజుకి అఘాయిత్యాలు పెరుగుతున్నందున డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. డ్రగ్స్, గంజాయితో సహవాసం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాకాలంలో ఉత్పన్నం అయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు ముందస్తు చర్యలు









తీసుకోవాలని సూచించారు. పాడుబడిన భవనాలను గుర్తించి ప్రాణనష్టం జరుగకుండా నివారించాలన్నారు. కుంటలు, చెరువులకు గండ్లు పడకుండా ఇరిగేషన్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. సకాలంలో రైతులకు ఎరువులు, విత్తనాలు, అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు చేయడానికి అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజల ప్రశంసలు పొందేలా అన్నిశాఖల ఉద్యోగులు విధులు నిర్వర్తించాలన్నారు. విదులకు వన్నె తెచ్చేలా మెలిగినప్పుడే ఉద్యోగులకు ఆత్మ సంతృప్తి మిగులుతుందన్నారు. కార్యాలయానికే పరిమితం కాకుండా ప్రభుత్వ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలని కోరారు. మహబూబాబాద్ జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దే బాధ్యత ఉద్యోగులపైనే ఉందన్నారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా సమస్యల పరిష్కారమే గీటురాయిగా పనిచేయాలని సూచించారు. ఉద్యోగులుగా కాకుండా ప్రజా సేవకులుగా పనిచేస్తేనే ప్రజలు హర్షిస్తారని తెలిపారు. ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు అందుతున్నందున వాటి అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అధికారులకు, ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అధనపు కలెక్టర్ డేవిడ్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, డిఎఫ్ఓ విశాల్ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతీ అంగన్‌వాడీ టీచర్ పిల్లలకు క్వాలిటీ పూర్వప్రాథమిక విద్య అందించాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్న ప్రతీ అంగన్‌వాడీ టీచర్ పిల్లలకు క్వాలిటీ పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలోని ఏకశిల బీఈడీ కళాశాలలో జనగామ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శనివారం అంగన్‌వాడీ టీచర్లకు జాతీయ నూతన విద్యావిధానం-2020లో భాగంగా పూర్వ ప్రాథమిక విద్య పాఠ్యాంశంలోని కరికులంలో మార్పులు చేసిన ప్రియదర్శిని, కరదీపికను ముఖ్యఅతిథిగా హాజరైన జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా జ్యోతిప్రజ్వలనతో ప్రియదర్శిని, పూర్వ ప్రాథమిక విద్యా కరదీపికను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మూడురోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో బ్యాచ్‌కు35మంది చొప్పున 19బ్యాచ్‌లతో పాటు జిల్లాలోని జనగామ, కొడకండ్ల, స్టేషన ఘన్‌పూర్ అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ తరగుతులు పూర్తి చేసుకున్న ప్రతీ అంగన్‌వాడీ టీచర్ పిల్లలకు క్వాలిటీ పూర్వ ప్రాథమిక విద్యను అందించాలన్నారు. ప్రతీ పిల్లవాడికి అంకెలు, ఆంగ్లఅక్షరములు, గణిత భావనలు నేర్పించాలని, అలాగే ప్రతీ పిల్లవాడి ఆరోగ్యం, ఆహారం, పూర్వ ప్రాథమిక విద్యను అందించాలన్నారు.





అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను సమయానికి హాజరయ్యే విధంగా చూడాలని, సెంటర్‌ను ఉదయం 9గంటలనుంచి సాయంత్రం 4గంటల వరకు నడిపించాలని, అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలను ఏబీసీ గ్రేడ్‌లుగా విభజించి ప్రతీ ఒక్కరూ ఏ గ్రేడ్‌లోకి వచ్చే విధంగా పూర్వ ప్రాథమిక విద్య అందించాలని, మంచి ప్రవర్తనను నేర్పించాలన్నారు. ప్రతీ బుధవారం పోషణ లోపం పిల్లలను బరువు తీయాలని, ఇ వారి తల్లిదండ్రులకు పిలిపించి గ్రామకార్యదర్శి ఆధ్వర్యంలో అవగాహన కల్పించాలన్నారు. పోషణ లోపం ఉన్న ప్లిలలు ఉన్న ఇంటిని సందర్శించాలన్నారు. జిల్లాలో అతి తీవ్ర లోప పోషణ పిల్లలు 194మంది ఉండగా, తీవ్ర లోప పోషణ పిల్లలు 1015మంది ఉన్నా రన్నారు. నాలుగు నెలల్లో వారిని మామూలు స్థితికి తీసుకరా వాలన్నారు. సర్వేలో ఉన్న పిల్లలు అందరూ కూడా అంగన్‌వాడీకేంద్రంలో హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి సరైన అవకాశాలు కల్పించాలన్నారు. ప్రతీ గర్భిణీ, బాలింతలను, పిల్లలనురక్తహీనత లేకుండా చూడాలని, మిల్లెట్స్‌తో ఉన్న ఆహారం తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో డీఈవో కె.రాము, జిల్లా సంక్షేమ అధికారిని జె.జయంతి, జనగామ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ రమాదేవి, జిల్లా సమన్వయ కర్తలు రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, మాస్టర్ ట్రైనర్స్, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ధరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం

మొదటి పేజి తరువాయి

ఈ ప్రజాపాలన కార్యక్రమం ద్వార ప్రజలను నుండి స్వీకరించిన వినతి పత్రా లను కంప్యుటర్లలో డాటా నమోదు చేశారు కంప్యుటర్ ఆఫరేటర్లు.డాటాను ఎంటర్ చేయడానికి మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రేత్యక కౌంటర్లు ఏర్పాటు చేశారు.కానీ కంప్యుటర్ అపరేటర్ల నిర్లక్ష్యంతో ప్రజలు అందచేసిన డాటాను సంక్రమంగా నమోదు చేయకపోవడంతో వారు అర్హులైనప్పటికి సంక్షేమాలు ఉచిత విద్యుత్ 200 యూనిట్లు,రూ.5వందలకే గ్యాస్ వంటివి రాకపో వడంతో తాము అర్హులమైనప్పటికి ఎందుకు రాలేదో తెలుసు కొవడానికి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లకు పోయి ప్రజలు మాకు అపథకాలు రాకపోవడానికి కారణం ఏమిటనీ అఫరేటర్లను ప్రజలు ప్రశ్నిస్తున్న క్రమంలో కంప్యుటర్ ఆఫరేటర్లు మాత్రం నిర్లక్ష్యంపు సమాదానాలతో మాకు తెలియదు..మీము అన్లైన్ చేశాము గాని గ్యాస్ ఆపీసుకు వెళ్ళండి,మేము చేసెది ఏమి లేదని సమాదానం చేప్తున్నారని ఆఫరేటర్లతో విసుకుచెందిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కంప్యుటర్ ఆఫరేటర్ల నిర్లక్ష్యంతో అనేక మంది ప్రజలు సంక్షేమాలకు దూరం అవ్వడమే కాకుండా,కంప్యుటర్ ఆఫరేటర్ల నిర్వహాకంతో కాంగ్రేస్ ప్రభుత్వం పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసంను కొల్లగొడ్తున్నారని,వీరిపై ఉన్నతాధికారులు చట్టరీత్య చర్యలు తీసుకుని అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషిచేయాలని కోరుతున్నారు.

## చేసిన సేవలకు దక్కిన పురస్కారం

### -టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్‌కు సేవా పురస్కారం

మహబూబాబాద్,జూన్22,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సేవా పురస్కారాల్లో మహబూ బాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెండ్యాల దేవేందర్‌కు అవార్డు వరించింది. సేవా పురస్కారం రావడం పట్ల సిఐ సంతోషం వ్యక్తం చేశారు. సిఐ చేసిన సేవలకు దక్కిన పురస్కారంగా పలువురు అభివర్ణించారు. తాను చేసిన సేవలకు గుర్తింపుగా సేవా పతకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించారు. ఉద్యోగ రిత్యా అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారు.



## ట్రాన్స్ఫర్ స్టేషన్ పనులు పూర్తి చేయండి

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

### క్షేత్రస్థాయిలో ట్రాన్స్ఫర్ స్టేషన్ల పరిశీలన

పోచమ్మ మైదాన్, జూన్ 22, ప్రభాతవార్త



ట్రాన్స్ఫర్ స్టేషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయా లని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. వరంగల్ పరిధి పోతన నగర్, హన్మకొండ పరిధి లోని బాల సముద్రంలో బల్దియా నిర్మిస్తునన ట్రాన్స్ఫర్ స్టేషన్ల పనుల పురోగతిని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సివిల్ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొచ్చేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజేష్, ఈఈలు రాజయ్య, సంజయ్ కుమార్, డిఇ రవికుమార్, ఏఈ సంతోష్, ఎస్ః శ్యామ్ రాజ్, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి,బట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిశేకం

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చిత్ర పటాలకు కాంగ్రేస్ నాయకులు పాలాభిశేకం చేశారు.రాయపర్తి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రేస్ నాయకుడు పర్నెం మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని రైతు రుణ మాఫీ చేసిన సందర్బంగా సీఎం రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క చిత్ర పటాలకు పాలాభిశేకం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు గ్రామ అద్యక్షుడు మారం దేవేందర్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ తిప్పర్తి నరేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కడారి సమ్మయ్య,సీనియర్ నాయకులు గాదె విజయ్ కుమార్,చెలుమల్ల రాజిరెడ్డి,సమ్మిరెడ్డి,భగవాన్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.